
www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

20

కామారెడ్డి



ఆదివారం 27 ఆగస్టు 2017




సింగీతం గేట్లు ఎత్తడంతో నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఉరకలు వేస్తున్న వరద నీరు

# వర్షం.. హర్షం!

**జిల్లాలో** శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. భారీ, చిన్న నీటి ప్రాజెక్టులు, జలాశయాలు వరద నీటితో కళకళలాడుతున్నాయి. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోచారం, కౌలాస్‌నాలా, కళ్యాణి, సింగీతం ప్రాజెక్టులు పూర్తి నీటి సామర్థ్యానికి చేరుకున్నాయి. సింగీతం గేట్లను ఎత్తి దిగువన ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టులోకి నీటిని వదిలారు. దీంతో నిజాంసాగర్‌లోకి 1,029 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుకుంది. జలాశయాలు, ప్రాజెక్టులు జలకళను సంతరించుకోవడంతో సందర్శకుల తాకిడి ఎక్కువైంది. జిల్లా వ్యాప్తంగా 62.1 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మాచారెడ్డిలో 117.4 మి.మీ, అత్యల్పంగా భిక్కనూరులో 35.6మి.మీ.ల వర్షపాతం నమోదైంది.



నిజాంసాగర్ ప్రాజెక్టులోకి చేరిన వరద నీరు

- జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం
- 62.1 మి.మీల వర్షపాతం నమోదు
- అత్యధికంగా మాచారెడ్డిలో 117.4 మి.మీ.
- అత్యల్పంగా భిక్కనూరులో 35.6. మి.మీల వర్షపాతం
- నిండుకుండల్లా పోచారం, కౌలాస్‌నాల ప్రాజెక్టులు
- సింగీతం రిజర్వాయర్ గేట్ల ఎత్తివేత
- అలుగుపారుతున్న కల్యాణి రిజర్వాయర్, మరికొన్ని చెరువులు
- ఈ రిజర్వాయర్ల నుంచే ఖరీఫ్ పంటలకు నీటి విడుదల
- నిజాంసాగర్‌లోకి వస్తున్న 1,029 క్యూసెక్కుల వరద నీరు
- ప్రస్తుత నిజాంసాగర్ నీటి మట్టం 2.255 టీఎంసీలు
- సదాశివనగర్, మాచారెడ్డిలో నీట మునిగిన పంటలు



రామలక్ష్మణ్‌పల్లి-నల్లమడుగు గ్రామాల మధ్యలో పొంగి పొర్లుతున్న వాగు


ఫొటోలు : సెంటర్ స్ప్రెడ్‌లో..
వివరాలు : 20లో..


# కొలువైన గణనాథుడు



- జిల్లాలో అట్టహాసంగా ప్రారంభమైన గణేశ్ నవరాత్రి ఉత్సవాలు
- గణనాథునికి భక్తుల నీరాజనాలు
- శోభాయమానంగా మారిన మండపాలు
- మండపాలను తనిఖీ చేసిన డాగ్ స్క్వాడ్ బృందం
- మట్టి గణపతుల ప్రతిష్ఠాపనపై ఆసక్తి చూపిన నిర్వాహకులు
- పూజా కార్యక్రమాలతో భక్తుల సందడి


3

వివరాలు
లోపలి పేజీల్లో..


# దోమలు బాబోయ్.. దోమలు



- రాత్రి అయిందంటే చాలు
- బిక్కుబిక్కుమంటున్న జిల్లా ప్రజలు
- అనారోగ్యం పాలవుతున్న వైనం
- వర్షాకాలంలో ప్రబలుతున్న అంటువ్యాధులు
- వ్యాధుల నివారణలో అధికారుల వైఫల్యం
- జిల్లా వ్యాప్తంగా జ్వరాల భారిన పడుతున్న ప్రజలు

జిల్లాలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారయింది. డ్రైనేజీల్లో చెత్త పేరుకపోవడంతో మురికి నీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. వర్షం పడడంతో కుంటల్లో నీరు చేరి దోమలు వృద్ధి చెందుతున్నాయి. సాయంత్రం అయిందంటే చాలు.. ఇంట్లోకి చొరబడి స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికున్‌గున్యా తదితర వ్యాధులు సోకి ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. ఇకనైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




8


కామారెడ్డిలో అస్తవ్యస్తంగా డ్రైనేజీలు

# పండుగపూట విషాదం

- బైక్‌ను ఢీకొట్టిన కారు
- తల్లి, కొడుకు మృతి
- తండ్రి, కూమార్తెకు తీవ్ర గాయాలు
- మృతురాలు భిక్కనూరు బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు

వినాయక చవితి పర్వదినాన కామారెడ్డి నుంచి పూజ సామగ్రి తీసుకొని స్వగ్రామానికి బైక్‌పై వెళుతుండగా భిక్కనూరు మండలం అంతంపల్లి వద్ద కారు ఢీ కొనడంతో తల్లి, కొడుకు మృతి చెందారు.



మృతి చెందిన శారద



.. శ్రీనిధ్

## ఇంటర్వ్యూ Interview

# డిసెంబర్‌లోగా రుణాలు అందిస్తాం

**సాయిలు, ఐకేపీ ఏరియా కో ఆర్డినేటర్, బాన్సువాడ**



**నియోజకవర్గంలోని 245 కొత్త మహిళా సంఘాల కు డిసెంబ ర్ వరకు రుణాలు ఇ చ్చేందుకు ప్రణాళిక రూపొందించాం. హ రితహారంలో భాగం గా సంఘాల్లోని ప్రతి మ హిళకు 5మొక్కలు చొప్పున నాటేందుకు అందచేశాం..' అని ఐకేపీ ఏరియా కోఆర్డినేటర్ సా యిలు తెలిపారు. 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ప లు విషయాలను వెల్లడించారిలా..**

**ఆంధ్రజ్యోతి :** నియోజకవర్గంలో ఎన్ని మహిళాసంఘాలు ఉన్నాయి? ఇప్పటి వరకు ఎన్ని కోట్ల రుణాలు అందజేశారు ?

**కో ఆర్డినేటర్ :** నియోజకవర్గంలోని నిజాంసాగర్, పిట్లం, పెద్ద కొడప్‌గల్, జుక్కల్, బిచ్కుంద, మద్నూర్ మండలాలలో 4427 సం ఘాలు ఉన్నాయి. ఇప్పటి వరకు 70 కోట్ల 30 లక్షల బ్యాంకు లింకేజి రుణాలు అందజేశాం.

**ఆంధ్రజ్యోతి :** నియోజకవర్గంలో కొత్తగా ఎన్ని సంఘాలను నమోదు చేశారు ? వారికి ఎన్ని లక్షల రుణాలు ఇచ్చారు. ?

**కో ఆర్డినేటర్ :** నియోజకవర్గంలోని ఆరు మండలాలలో 245 కొత్త సంఘాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘాలకు డిసెంబర్ లోగా రుణాలు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం.

**ఆంధ్రజ్యోతి :** నియోజకవర్గంలో ఎన్ని మండలాల లో గ్రామ సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎన్ని పని చేశాయి ? ఎన్ని బస్తాల వరి ధాన్యం కోనుగోలు చేశారు? ఎంతమంది రైతులు విక్రయించారు?

**కో ఆర్డినేటర్ :** నియోజకవర్గం లోని జుక్కల్, మద్నూర్, బిచ్కుంద ,పిట్లం మండలాలలో ఆరు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు గ్రామ సంఘాల ఆధ్వర్యంలో నడిచాయి. ఈ కేంద్రాలలో 1267 మంది రైతులు 77వేల 837 క్వింటాళ్ల 60 కిలోల వరి ధాన్యం విక్రయించారు.

**ఆంధ్రజ్యోతి :** గ్రామసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎన్ని డబ్బులు చెల్లించారు? గ్రామ సంఘాలకు ఎంత కమీషన్ సమకూరింది?

**కో ఆర్డినేటర్ :** జుక్కల్, బిచ్కుంద, మద్నూర్, పిట్లం మండలాలలో ఆరు కేంద్రాలలో వరిధాన్యం విక్రయించిన రైతులకు 11 కోట్ల 99లక్షల 84వేల 75రూ.లు చెల్లించామని, ఆరు సంఘాలకు 24 లక్షల 90వేల కమీషన్ సమకూరింది.

**ఆంధ్రజ్యోతి :** 2017-18 సం..నికి గాను ఎన్ని సంఘాలకు ఎన్ని రుణాలు అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు ?

**కో ఆర్డినేటర్ :** 2017-18 సం.నికి గాను 3466 గ్రామ సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాన్ని 74కోట్ల 70లక్షల రూ.లు చెల్లించేందుకు ప్రణాళిక సిద్ధంచేశాం.

**ఆంధ్రజ్యోతి :** నియోజకవర్గంలోని స్త్రీ నిధి కింద ఎన్ని సంఘాలకు ఎన్ని కోట్ల రూపాయల రుణాలను అందజేశారు ?

**కో ఆర్డినేటర్ :** స్త్రీనిధి కింద 4427 సంఘాలకు గాను 15 కోట్ల 43లక్షల రుణాలను అందజేశాం. 1 కోటి 16 లక్షల రూపాయల విలువ చేసే పాడి గేదెలను అందించాం.

**ఆంధ్రజ్యోతి :** నియోజకవర్గంలో సీ , డీ గ్రేడ్ సంఘాలు ఎన్ని? సంఘాల బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

**కో ఆర్డినేటర్ :** నియోజకవర్గంలోని ఆరుమండలాల్లో సీ, డీ గ్రేడ్ సంఘాలు 504 ఉన్నాయి. ఈ సంఘాలను బలోపేతం చేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించి సంఘసభ్యులకు అవగాహన కల్పిస్తు రికవరీపై దృష్టిసారించాం.

**ఆంధ్రజ్యోతి :** కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

**కో ఆర్డినేటర్ :** సంఘాల సభ్యులు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు మండలసమాఖ్య, గ్రామ సమాఖ్య సమావేశాలలో అవగాహన కల్పిస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి :** నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

**కో ఆర్డినేటర్ :** నియోజకవర్గంలోని ఆరు మండలాలలో యువతి, యువకులకు ఉపాధి కల్పించేందుకు స్వయం ఉపాధి పథకం కింద వివిధ రంగాలలో శిక్షణ తీసుకునేందుకు సిఫారసు చేస్తున్నాం. శిక్షణ అనంతరం ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాన్నికై సిఫారసు చేస్తున్నాం.

- బాన్సువాడ

# పల్లె కిక్కు



- పల్లెల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్టుషాపులు
- కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న మద్యం మహమ్మారి
- మద్యానికి బానిస అవుతున్న యువత
- వైన్‌షాపుల గడువు ముగియడంతో బెల్టుకు మద్యం సరఫరా
- వైన్స్ యజమానులు, బెల్టు షాపుల వారు కుమ్మక్కు
- కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు

**బాన్సువాడ :** ప్రభుత్వం ఒకవైపు అక్రమ రవాణా, కల్తీ వస్తువులను అరికట్టేందుకు పకడ్బందీగా తనిఖీలు చేపడుతోంది. గుట్కా, మట్కా, పేకాట, మద్యం సిట్టింగ్ వంటి వాటిని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిన విషయం తెలిసిందే. కానీ పల్లె ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్టు షాపుల నియంత్రణలో మాత్రం అటు ప్రభుత్వం, ఇటు ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు పూర్తిగా విఫలమైనట్లు చెప్పుకోవచ్చు. పచ్చటి కుటుంబాల్లో మద్యం చిచ్చు పెడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అయ్యేస్థాయిలో మద్యం ఏరులై పారుతోంది. ఒకవైపు ప్రభుత్వం మద్యం తాగి వాహనాలు నడపరాదని డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసులతో పకడ్బందీగా వ్యవహరిస్తుంటే మరోవైపు పల్లెల్లో బెల్టు షాపులు పట్టుగొడుగుల్లా వెలుస్తూ కుటుంబాలను రోడ్డున పడేస్తున్నాయి. కూలీ పనులు చేసుకుంటూ జీవనం చేసే కుటుంబాలే ఎక్కువగా పల్లె ప్రాంతాల్లో ఉంటాయి. ఉదయం నుంచి రాత్రి పడుకునే వరకు కాయాకష్టం చేసి అలసి పోతారు. దీంతో పల్లెల్లో మద్యం మహమ్మారి వారిని ఆకర్షితులను చేసుకుంటోంది. దీంతో ప్రతి నిత్యం మద్యం కోసం కుటుంబంలో తగదాలకు చోటు చేసుకుని చివరికి రోడ్డున పడే పరిస్థితులు పల్లె ప్రాంతాల్లో కనిపిస్తున్నాయి. ఇదంతా ఉన్నతాధికారుల దృష్టిలో ఉన్నప్పటికి నియంత్రించడంలో మాత్రం పూర్తిగా విఫలం అవుతున్నారు. ప్రతీ రోజు కాయాకష్టం చేసుకునేంత వరకు పూడగడవని కుటుంబాలు పల్లెల్లో ఎన్నో కనిపిస్తాయి. ఈ బెల్టు షాపులు పల్లెల్లో పుట్టుకొచ్చి వారి కుటుంబాల్లో చిచ్చు పెడుతున్నాయి. చివరికి మద్యానికి బానిసై ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి చేరుతున్నాయి. పల్లెల్లో ఎక్కువగా యువత మద్యానికి బానిసై పక్కదారి పడుతోంది. దీంతో తల్లిదండ్రులు , మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో వైన్ షాపుల యజమానులు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ నెలాఖరుతో షాపుల గడువు ముగియనున్న నేపథ్యంలో మద్యం స్టాక్‌ను ఎక్కువ మొత్తంలో తెప్పించి బెల్టుషాపులకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా బెల్టుషాపుల నిర్వాహకులతో వైన్‌షాపుల యజమానులు మిలాకత్ అయి భాగస్వామ్యంతో పల్లెలో ఎక్కువ మొత్తంలో బెల్టు షాపులు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. వీరికి తోడుగా ఎక్సైజ్‌శాఖలోని కొంత మంది సిబ్బంది అండగా నిలుస్తూ తనిఖీల సమయంలో సమాచారం అందిస్తూ బెల్టు షాపులకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు సమాచారం. పల్లెల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు కోనసాగుతున్నాయని ఎక్సైజ్‌శాఖ అధికారులకు సమాచారం అందించినా తనిఖీలు చేపట్టకుండా కొంతమంది సిబ్బంది ముడుపులు తీసుకుని అలాంటిదేమీ లేదని చేతులెత్తుస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. బెల్టు షాపులపై జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు తనిఖీలకు వచ్చే సమయంలో కొంతమంది ఎక్సైజ్ సిబ్బంది, వైన్‌షాపుల నిర్వాహకులకు వెనువెంటనే సమాచారం అందించి సహకరిస్తున్నట్లు సమాచారం. దీంతో తనిఖీలు చేపట్టినా ఎలాంటి మద్యం లభ్యం కాకుండా జాగ్రత్త పడుతున్నట్లు తెలిసింది. ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి బెల్టు షాపుల నిర్వాహణపై కఠిన చర్యలు తీసుకుని మధ్యతరగతి ప్రజల కుటుంబాలు విచ్ఛి న్నం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పల్లె ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# శిథిలావస్థలో బాలికల పాఠశాల భవనం

- తడిసి ముద్దయిన తరగతి గదులు
- సెలవు ప్రకటించిన ఉపాధ్యాయులు



తడిసిపోయిన తరగతి గది



పైకప్పు పెచ్చులూడిన దృశ్యం

**లింగంపేట :** మండల కేంద్రంలోని బాలికల ఉన్నతపాఠశాల భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. భవనం పైకప్పు పెచ్చులు ఊడిపడి ప్రమాదకరంగా మారింది. శనివారం కురిసిన వర్షానికి తరగతి గదుల్లో నీరు నిలవడంతో కూర్చునేందుకు స్థలం లేకుండా పోయింది. దీంతో చేసేదేమీ లేక పాఠశాలకు ఉపాధ్యాయులు సెలవు ప్రకటించారు. మండల స్థాయిలో టాపర్లుగా నిలచే ఈ పాఠశాల విద్యార్థులకు గదుల కొరతతో పాటు ఉన్న గదులు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. వర్షం కురవడంతో ఉపాధ్యాయుల స్టాఫ్‌రూంలో పుస్తకాలు, రికార్డులు తడిసి ముద్దయ్యాయి. తరగతి గదుల్లో పైకప్పు పెచ్చులు ఊడిపడ్డాయి. దీంతో తరగతి గదిలో కి వెళ్లేందుకు సైతం విద్యార్థులు జంకుతున్నారు. తమ పిల్లలు ప్రమాదం అంచున విద్యాభ్యాసం చేయాల్సిన పరిస్థితి నెలకొందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా పాఠశాలకు సెలవు ఇచ్చిన విషయం తన దృష్టికి రాలేదని ఎంవిఈవో రామస్వామి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకు ఫోన్‌చేసి వివరణ కోరగా తరగతి గదులు తడిసిపోవడంతో పాటు విద్యుత్ షాక్ వస్తుందని ఎస్ఎమ్‌సీ కమిటీ సెలవు ప్రకటించాలని కోరడంతో సెలవు ప్రకటించినట్లు తెలిపారు.

## ఆధ్యాత్మికం

### గణపతి మంత్రంతో కలిగే ప్రయోజనాలు

**బాన్సువాడ టౌన్ :** భారతీయసంస్కృతి, హిందు పురాణాల ప్రకారం ఏ దైవ కార్యక్రమం అయినా వినాయకుడి పూజతోనే ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమాల్లో విఘ్నేశ్వరుడి మంత్రాలను తప్పకుండా ఉచ్చరించడం జరుగుతుంది. ఈ మంత్రాలు అత్యంత శక్తివంతమైనవిగా నమ్ముతారు. ఓం గం గణపతయే నమః అనే మంత్రం చాలా విశేషమైంది. గణపతి మూలాధార చక్రానికి అధిపతి. కావున ఈ మంత్రంతో మూలాధార చక్రానికి శక్తి లభించి ఉత్తేజితం అవుతుంది. గణపతి మంత్రం జపించడం ద్వారా ఆటంకాలన్ని తొలగిపోతాయని వేద పండితులు చెబుతున్నారు.

## లీడర్ వాయిస్

### భోజన ఏజెన్సీ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి



**బాన్సువాడ :** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు లాభాపేక్ష లేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారు. అయినా ప్రభుత్వం మాత్రం వారికి చార్జీలు పెంచడం లేదు. ప్రస్తుతం 6.18రూ.లు లేదా 8.18రూ.లు చొప్పున అందజేస్తుంది. ప్రభుత్వం పునరాలోచించి రూ.12 చొప్పున చేయాలి. ప్రభుత్వమే గుడ్లు సరఫరా చేయాలి. ఏజెన్సీ దారులకు గౌరవ వేతనం చెల్లించి ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

**జె. రవీందర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు**

# పండుగపూట విషాదం

● అంతంపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం ● బైక్‌ను ఢీకొట్టిన కారు ● తల్లి, కొడుకు మృతి ● తండ్రి, కూమార్తెకు తీవ్ర గాయాలు





ప్రమాద స్థలం వద్ద శారద, శ్రీనిధ్ మృతదేహాలు



ప్రమాద వివరాలను తెలుసుకుంటున్న కామారెడ్డి డీఎస్పీ ప్రసన్నరాణి

**భిక్కనూరు:** భార్యభర్తలిద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు. ఉద్యోగ నిమిత్తం, ఇద్దరు పిల్లల చదువులకై కామారెడ్డి పట్టణంలో ఉంటున్నారు.వినాయక చవితి పండుగను జరుపుకోవడానికి పూజ సామగ్రిని తీసుకోని కామారెడ్డి నుంచి వారి స్వగ్రామానికి పండుగ రోజున తెల్లవారుజామున బైక్‌పై భార్యభర్తలిద్దరూ వారిద్దరి పిల్లలతో బయలుదేరారు. మండలంలోని అంతంపల్లి గ్రామ శివారులో కారు రూపంలో వచ్చిన మృత్యువు వీరి బైక్‌ను వెనుక నుంచి కారు అతివేగంతో ఢీ కొట్టడంతో భార్య, కుమారుడు సంఘటన స్థలంలోనే తీవ్రగాయాలతో అక్కడిక్కడే మృతిచెందగా, భర్త, కుమార్తె తీవ్రగాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మెదక్ జిల్లా తొనిగండ్ల గ్రామానికి చెందిన అమ్మన్నగారి సురేష్, శారద(42) భార్యభర్తలు. వారిరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు. సురేష్ మెదక్ జిల్లా లక్ష్మాపూర్ తాండాలో పనిచేస్తుండగా, శారద భిక్కనూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పని చేస్తున్నారు. వీరు ప్రస్తుతం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నివాసముంటుండగా, పిల్లలిద్దరు శ్రీనిధ్(9), శ్రీనిధి కామారెడ్డిలోని లిటిల్ స్కాలర్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. వీరు వినాయకచవితి పండుగకు స్వగ్రామం మెదక్ జిల్లా తొనిగండ్లకు వారి బైక్‌పై బయలుదేరారు. మండలంలోని అంతంపల్లి గ్రామ సమీపానికి రాగానే కామారెడ్డి వైపు నుంచి అతివేగంతో వస్తున్న స్విఫ్ట్ కారు వెనుక నుంచి బైక్‌ను ఢీ కొట్టింది. బైక్‌పై ఉన్న శారద,శ్రీనిధ్ అక్కడిక్కడై మృతిచెందారు. సురేష్, శ్రీనిధి, కారులో ఉన్న నలుగురు యువకులకు తీవ్రగాయాలు అయ్యాయి. ఈ ప్రమాద విషయం తెలుసుకున్న భిక్కనూరు సీఐ కోటేశ్వర్‌రావు, ఎస్సైలు రాంబాబు, కృష్ణమూర్తి సంఘటన స్థలానికి చేరుకోని గాయపడిన వారిని స్థానికుల సహాయంతో 108 వాహనంలో కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కామారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం తీవ్ర గాయాలైన సురేష్, శ్రీనిధిని మెరుగైన చికిత్స కోసం హైదరబాద్‌కు తరలించారు.ఈ మేరకు ప్రమాద స్థలాన్ని కామారెడ్డి డీఎస్పీ ప్రసన్నరాణి పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.మృతదేహాలను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## అనారోగ్య బాధితులకు ఆరోగ్య శ్రీ అర్హత సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్



ఆరోగ్య శ్రీ అర్హత సర్టిఫికెట్‌ను అందజేస్తున్న కలెక్టర్

**కామారెడ్డి:** జిల్లాలో అనారోగ్యం భారిన పడిన ఇద్దరు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సత్యనారాయణ బాదితులు ఇద్దరికి ఆరోగ్య శ్రీ అర్హత సర్టిఫికెట్లను అందజేశారు. వారు కలెక్టర్‌ను కలిసి ఆరోగ్య శ్రీ అర్హత సర్టిఫికేట్ ఇస్తే తాము ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకుంటామని అవేదన వ్యక్తం చేయడంతో కామారెడ్డి జిల్లా గాంధారికి చెందిన అనోబాబా మచాలే బాబా, నసురుల్లాబాద్ మండలం దుర్కికి చెందిన అవినాష్‌బాబుకు కలెక్టర్ సత్యనారాయణ ఆరోగ్య శ్రీ అర్హత సర్టిపికెట్లను అందజేశారు. అనోబాబా మచాలే బాబా గుండె నొప్పితో బాధపడుతుండగా అవినాష్‌బాబు మూత్ర నాలల సమస్యతో బాదపడుతున్నట్లు కలెక్టర్‌కు బాధితులు వివరించారు.కలెక్టర్ స్పందించి ఇద్దరి ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేశారు.

## 'ప్రతీ విద్యార్థి ఎంఆర్ టీకా వేయించుకోవాలి'

**కామారెడ్డిటౌన్:** జిల్లాలో 19 యేళ్లలోపు ప్రతీ విద్యార్థి తట్టు, రూబేల్లా ఎంఆర్ వ్యాక్సిన్ టీకాను వేయించుకోవాలని జిల్లా ఎంఆర్ పోగ్రాం అధికారి డాక్టర్ చంద్రశేకర్ తెలిపారు. శనివారం నిజాంసాగర్ రోడ్‌లోని జీవదాన్ హైస్కూల్‌లో ఎంఆర్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులందరికి టీకాలను వేయించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్‌లలో చదువుతున్న ప్రతీ విద్యార్థి టీకా వేసేలా స్కూల్ యాజమాన్యాం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.

## చెక్‌డ్యాంలో పడి యువకుడి మృతి



ప్రకాష్ మృతదేహం

**మద్నూర్ :** మండలంలో కొడ్చెర్ల గ్రామానికి చెందిన యువకుడి చెక్‌డ్యాంలో పడి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. కోడ్చెరా గ్రామానికి చెందిన ప్రకాశ్(16) అనే పశువుల కాపరి పశువులను మేపుకుంటు చిన్న ఎక్లారా చెక్ డ్యాం వద్ద ప్రమాదవశాత్తు పడిపోవడంతో మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. శనివారం మద్యాహ్నం శవంపైకి తేలడంతో గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మద్నూర్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై కాశీనాథ్ తెలిపారు.

## గోడ కూలి మహిళకు గాయాలు

● ఆటో రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసం



వర్షానికి కూలిన గోడ

**దోమకొండ :** మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో శనివారం ఇంటి గోడ కూలడంతో మహిళకు తీవ్రగాయాలు అయినట్లు ఎసై నరేందర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ముత్యంపేట్ గ్రామానికి చెందిన అన్నారం శ్రీజ శనివారం ఉదయం ఇంటి ఆవరణలో శుభ్రం చేస్తుండగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పక్కింటి గోడ కూలడంతో శిథిలాల కింద శ్రీజ చిక్కుకుపోయింది.వెంటనే ఆమె కుటుంబ సభ్యులు స్థానికులు కలిసి శ్రీజను బయటకు తీసి కామారెడ్డి, ఏరియా ఆసుపత్రికి తరలించగా త్రీవ గాయాలు అయిన శ్రీజకు ప్రథమ చికిత్స నిర్వహించి హైదరబాద్‌కు తరలించినట్లుగా శ్రీజ బంధువులు తెలిపారు. కూలిన గోడ గ్రామ సర్పంచ్ మనోహర్‌రెడ్డిదని వర్షాలకు గోడ తడిసి కూలేలా ఉందని సదరు కు టుంబ సభ్యులు ఎన్ని మార్లు స ర్పంచ్‌కు చెప్పినా పట్టించుకోలేదని, శ్రీజ భర్త సత్యం, సర్పంచ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు.శ్రీజ గాయాలపాలు కాగా, శ్రీజ భర్త సత్యం ఆ టో నడుపుతు జీవనం కోసాగిస్తున్నారని,గోడ కూలిన సమయంలో ఆటోతో పాటు, కటుంబ సభ్యులకు చెందిన రెండు ద్విచక్ర వాహనాలు దెబ్బతీన్నాయి. బాతుల ఫిర్యాదు మేరకు సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు ఎస్సై నరేందర్ తెలిపారు.

Few Management Quota Seats are available in
English Medium
D.Ed/D.El.Ed COLLEGE
Centrally Located in Warangal Urban City
Contact: 9490852251, 9550728431
DIET-2016-18 Batch
Qua: ఇంటర్ 35% Any Category
Fee:15000/-Per Year, Kadapa, A.P.
Cont. : 7673998888, 8008458245

## ప్రాజెక్టుల సమాచారం

| | గరిష్ఠ మట్టం (అడుగుల్లో) | ప్రస్తుత మట్టం (అడుగుల్లో) | గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో) | ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో) | నీటి చేరిక (క్యూసెక్కుల్లో) | విడుదల (క్యూసెక్కుల్లో) |
|---|---|---|---|---|---|---|
| శ్రీరాంసాగర్ | 1,091.90 | 1,068.80 | 90.31 | 26.645 | 2,334 | 500 |
| నిజాంసాగర్ | 1,405.00 | 1,384.00 | 17.802 | 2.225 | 1029 | 1,454 |

## జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

**కామారెడ్డిటౌన్:** జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని రోటరి క్లబ్ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎన్‌వైకె జిల్లా కో ఆర్డినేటర్ రాంచందర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాయిలులు ముఖ్య అతిథిగా హజరైయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడుగా శేర్ల రమేష్, కార్యదర్శిగా అనిల్‌కుమార్, సహయకార్యదర్శిగా బాబా, కోశాధికారిగా శ్రీనివాస్, సభ్యులుగా దివ్య, సాయిలు, ప్రమాణ స్వీకారం చేశారు. యువత క్రీడీ స్ఫూర్తి పెంపోందిచడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, రంజిత్ మోహాన్, అకుల నర్సింలు, తదితరులున్నారు.

## బంగారం ధరలు



| | | | |
|---|---|---|---|
| బిస్కెట్ బంగారం | 10 గ్రాములకు | రూ. | 30,200 |
| ఆర్నమెంట్ బంగారం | 10 గ్రాములకు | రూ. | 29,800 |
| వెండి | 10 గ్రాములకు | రూ. | 425 |

## సినిమా గైడ్ కామారెడ్డి



| | | |
|---|---|---|
| ప్రియా70 ఎంఎం | .. | నేనే రాజు నేనే మంత్రి |
| ప్రియా 35 ఎంఎం | .. | ఫిదా |
| శాంతి | .. | లై |
| దర్శన్ | .. | జయ జానకి నాయక |

AJC CLASSIFIEDS

BUSINESS OFFER
☞ Wanted Town Wise Distributors in Telangana for FONICS LED LIGHTS with investment 25,000/- with good returns. Ph : 96666 00188.
AJB-398660

LEGAL HELPLINE
★ Phany, Passbook, Survey, NOC, MRO, RDO, Collector Works, Land Disputes, Out of Court Settelments, GHMC, Loans ACB & CBI, Cases,
www.indianLegalhelpline.com Ph:7893011777
AJH-376400

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

ANDHRA JYOTHI Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజు... క్లాసిఫైడ్స్
-: సంప్రదించవల్సిన నెంబర్లు :-
కామారెడ్డి: 99854 11129, 99854 00084,
బాన్సువాడ :99084 63298

ఆంధ్రజ్యోతి
కామారెడ్డి
4
కామారెడ్డి । ఆదివారం 27 ఆగస్టు 2017
కామారెడ్డి । మాచారెడ్డి । దోమకొండ । భిక్కనూరు । సదాశివనగర్ । తాడ్వాయి । రాజంపేట । రామారెడ్డి । బీబీపేట

## 11వ రోజుకు చేరిన మండల సమాఖ్య ఉద్యోగుల సమ్మె

కామారెడ్డిటౌన్: తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం ముందు చేపడుతున్న మండల సమాఖ్య ఉద్యోగుల నిరవధిక సమ్మె శనివారంతో 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ డిమాండ్‌లను పరిష్కరించేలా వరం ఇవ్వాలని వినాయకుడికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఒంటి కాలపై ప్రార్థన చేస్తూ, గుంజీలు తీసారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ఉద్యోగు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు సాయిలు, కార్యదర్శి యశ్వంత్, లత, అనిల, స్వాతి, నవనీత, అన్నపూర్ణ, దత్తు తదితరులున్నారు.

# ప్రమాదాలకు నిలయం తూంపల్లి రోడ్డు

● ప్రమాదకరంగా మూలమలుపులు ● ఇబ్బందుల్లో ప్రయాణికులు ● ప్రమాద సూచిక బోర్డులు కరువు ● పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు

రామారెడ్డి: మండలంలోని స్కూల్ తండా, సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామాలను కలిపే భీమ్‌గల్‌లను ఈ రోడ్డు కలుపుతుంది. వ్యాపార నిమిత్తం భీమ్‌గల్, సిరికొండ మండలాల నుంచి కామారెడ్డికి రోజు ప్రయాణికుల ఆర్టీసీ బస్సుల్లో, ద్విచక్రవాహనాలు, కార్లలో ప్రయాణిస్తారు. అలాగే లారీలు, గూడ్స్ వాహనాలతో రోడ్డు పై ఎప్పుడు తిరుగుతాయి. స్కూల్ తండా దాటిన కిలో మీటర్ దూరం నుంచి దట్టమైన ఆడవీ ప్రాంతం కొండపూర్, తూంపల్లి వరకు ఉంది. ఈ దట్టమైన ఆటవీ ప్రాంతంలో సుమారు ఏడు అతి ప్రమాదకరంగా మూలమలుపులు ఉన్నాయి. ఎదుటి వాహనాలు కనబడకుండా ఈ మూల మలుపులు ఉన్నాయి. కనీసం ఆర్అండ్‌బీ అధికారులు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఇటీవల ముసీనగర్, గడ్కోల్ గ్రామాల తండాలకు చెందిన యువకులు బైక్‌లపై వెళ్తు ఎదుటి వాహనాలు కనబడకపోవడంతో రోడ్డు ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయారు. అలాగే ఆర్టీసీ బస్సులు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఇలా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న అధికారులకు మాత్రం పట్టడం లేదు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, మూల మలుపుల వద్ద బండరాళ్లను చెట్లను తొలగించి రోడ్డు వెడల్పు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



స్కూల్ తండా - తూంపల్లి రోడ్డులో ముల మలుపు

## ఇంటర్వ్యూ

### గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి


వినయ్‌కుమార్, ఎస్సై, రామారెడ్డి

**ఆంధ్రజ్యోతి:** గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

**ఎస్సై:** గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండపాల నిర్వహకులకు అవగాహన కల్పిస్తున్నాం. అలాగే మండపాల నిర్వహకులు ప్రతీ రోజు మండపాల వద్ద ఉండాలని తెలుపుతున్నాం.

**ఆంధ్రజ్యోతి:** గ్రామాల్లో వినాయక నిమజ్జనం వరకు పోలీసు భద్రత ఎలా చేపడుతున్నారు?

**ఎస్సై:** వినాయకులను ఏర్పాటు చేసిన నాటి నుంచి నిమజ్జనం వరకు ప్రతీ రోజు పోలీసులు గ్రామానికి ఇద్దరి చొప్పున వెళ్తున్నారు. మండపాల నిర్వహకులతో మాట్లాడుతూ ఎమైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటున్నాం.

**ఆంధ్రజ్యోతి:** మండపాల వద్ద సౌండ్ సిస్టమ్స్‌ను ఉపయోగిస్తున్నారా?

**ఎస్సై:** గణనాథుల మండపాల వద్ద సౌండ్ సిస్టమ్‌కు అనుమతి లేదు. కాకపోతే మండపాల వద్ద భక్తి పాటల కోసం ఉపయోగించుకోవచ్చని చెబుతున్నాం. మండపాల నిర్వహకులు భక్తి శ్రద్ధలతో ఉండాలని సూచిస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** మండపాల చెడువ్యసనాలకు పాల్పడితే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

**ఎస్సై:** గణేష్ మండపాల వద్ద ఎవ్వరైన పేకాట, మద్యం, అకతాయి పనులు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలుపుతున్నాం. చెడువ్యసనాలకు పాల్పడే వారి పై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తాం.

## గణేశ్ మండపాల నిర్వహకులపై ఒత్తిళ్లను మానుకోవాలి

● కలెక్టర్‌కు వీహెచ్‌పీ, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యుల వినతి


జేసీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కామారెడ్డిటౌన్:వినాయక ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని గణేశ్ మండపాల నిర్వాహకులకు ప్రభుత్వ శాఖల అధికారుల నుంచి అనుచిత ప్రవర్తనతో, ఒత్తిళ్లు వస్తున్నాయని, ఒత్తిళ్లు చేయడం మానుకోవాలని కామారెడ్డి విశ్వహిందూ పరిషత్, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం జిల్లా కలెక్టర్‌ను విన్నవించుకున్నారు. పట్టణంలో ర్యాలీగా బయలుదేరి కలెక్టరెట్ చేరుకుని, కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జేసీ సత్యనార్యకు వినతి పత్రం అందజేశారు. జిల్లా అయిన తర్వాత మొట్ట మొదటి సారి ఉత్సవాల్లో జిల్లా పోలీసు, విద్యుత్‌శాఖ, ఇతర శాఖల అధికారులు అనుచితంగా నిబంధనలు పెట్టి మండపాల నిర్వాహకులను ఒత్తిళ్లకు గురిచేస్తున్నారన్నారు. పూర్వం నుంచి కామారెడ్డిలో విద్యుత్ దీపాలతో, భారీ సెట్టింగ్‌లతో, వివిధ రూపాలతో వినాయకులను, సెట్టింగ్‌లతో ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని, జిల్లా నలుమూలల నుంచి ఉత్సవాలను తిలకించేందుకు నిత్యం వేలాది మంది ప్రజలు వస్తుంటారన్నారు. విద్యుత్ రుసుము చెల్లించాలని ఆంక్షలతో మండపాలకు విద్యుత్ సరఫరా ఇవ్వకుండా అధికారులు ఒత్తిళ్లు చేస్తున్నారన్నారు. పోలీసు, విద్యుత్, అధికారుల నిరంకుశ, నియంతృత్వ దోరణిని మానుకోవాలని వారు కోరారు. ప్రశాంత వాతావరణం నెలకొల్పి హిందువులకు సహకరించాలని వారు కోరారు. గణేశ్ ఉత్సవాలపై ఆంక్షలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ, గణేశ్ ఉత్సవ కమిటి సభ్యులు మోతె కృష్ణాగౌడ్, కైలాస్‌శ్రీనివాస్, చింతల రమేష్, పుల్లూరి సతీష్, ఉప్పల హరిదర్,జూలూరి సుధాకర్,రాంమోహన్, బాలాజీ, నరేష్‌రెడ్డి, నర్సింలు తదితరులున్నారు.

## ఘనంగా గణేశ్ ఉత్సవాలు ప్రారంభం

కామారెడ్డిటౌన్: వినాయక చవితి ఉత్సవాలు జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. 9రోజుల పాటు కామారెడ్డిలో వినాయక ఉత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. ఇందుకోసం వినాయక మండపాల్లో వినాయకుడు కొలువతీరాడు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు యువజన, కుల, వ్యాపార, ఆయా సంఘాల ఆధ్వర్యంలో వినాయకులను ఊరేగింపుతో డప్పు చప్పులతో వినాయక మండపాల్లో ప్రతిష్టించారు. ఘనంగా మొదటి రోజు పూజలు నిర్వహించారు. అలాగే జిల్లా ప్రజలు తమ గృహాల్లో వినాయకుని పూజలు చేశారు.వినాయకుడికి ఉండ్రాళ్లు, పాయసం, లడ్డు, తీపి వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. తమ మొక్కులను తీర్చుకున్నారు. జిల్లా కేంద్రంలో రైల్వేస్టేషన్, సుభాష్‌రోడ్, సిరిసిల్లారోడ్, నాజ్‌టాకీస్‌రోడ్, తదితర ప్రాంతాల్లో భారీ సెట్టింగ్‌లను వేశారు.

### మాచారెడ్డిలో..

మాచారెడ్డి: మండలంలోని మండపాల వద్ద గణనాథులు కొలువుదీరారు. మండలంలోని ఇసాయిపేట్, అక్కాపూర్ గ్రామాల్లోని ఫ్రెండ్స్ యూత్, ఋషి యూత్ ఆధ్వర్యంలో మట్టి గణనాథులను ఏర్పాటు చేశారు.ఇసాయిపేట్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో సుమారు రూ.10వేలతో హైదరాబాద్ నుంచి మట్టి గణపతిని తయారు చేయించి మండపంలో నిలిపారు. పర్యావరణాన్ని రక్షించడానికి మట్టి గణపతులను నిలిపినట్లు వారు తెలిపారు.

### సదాశివనగర్‌లో..

సదాశివనగర్ రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం కురిసిన వర్షాన్ని కూడా లెక్క చేయకుండా వినాయక మండపాలను అందంగా అలంకరించి రాత్రి సమయంలో రాత్రి సమయంలో వినాయక వినాయకులను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రతిష్టాపన చేశారు. శనివారం ఉదయం ఈతరం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

### తాడ్వాయిలో..

తాడ్వాయి: మండలంలో వినాయక చవితి సందర్భంగా శుక్రవారం పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తాడ్వాయి మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో గణనాథులను ప్రతిష్ఠించారు. ఉదయం నుంచే భక్తులు పండుగ సందర్భంగా స్థానిక దేవాలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామాల్లోని కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన మండపాల వద్దకు గణనాథులను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రతిష్ఠించారు.

### భిక్కనూరులో..

భిక్కనూరు: మండలకేంద్రంతో పాటుగా మండలంలోని అన్నిగ్రామాల్లో వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఇళ్లలో గణనాథుడిని ప్రతిష్ఠించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


భిక్కనూరులో కొలువుదీరిన మట్టి గణపతి


సదాశివనగర్‌లో గణనాథుడు

## సదాశివనగర్‌లో 116.8 మిల్లీ మీటర్ల వర్షపాతం

సదాశివనగర్ రూరల్: మండలంలో శనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి అనేక వాగులు పొంగిపోర్లగా వందలాది ఎకరాల్లో వరి పొలాలు, పత్తి పంట నీట మునిగాయి. మండలంలోని భూంపల్లి సమీపంలో ఉన్న గుండం వాగు ఉప్పోంగి ప్రవహించడంతో తుక్కోజివాడి, తిమ్మోజివాడి గ్రామాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ధర్మారావుపేట్ నుంచి అమర్లబండ వరకు నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు ధర్మారావుపేట్ వద్ద కల్వర్టును సరిచేయకపోవడంతో పంట పొలాలు నీట మునిగి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నీటికి అనుకోని ఉండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ధర్మారావుపేట్ పెద్ద చెరువు మిషన్ కాకతీయ పనుల్లో తుమ్ములు నిర్మించి మట్టి సరిగా పోయకపోవడంతో కురిసిన వర్షానికి గండి ఏర్పడే ప్రమాదం ఉందని నీటి పారుదల శాఖ అధికారులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకొని జేసీబీ, ట్రాక్టర్లతో మట్టి పోయడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్తులు పేర్కొన్నారు. మండలంలోని అమర్లబండ, లింగంపల్లి, సదాశివనగర్ కొత్త చెరువు నిండిపోగా అన్ని చెరువుల్లో దాదాపు 80 శాతం నీరు చేరింది.


ధర్మారావుపేట్‌లో నీటమునిగిన పొలాలు ప్రమాదపు అంచున ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

## లింగంపేట మైనారిటీ పాఠశాలలో 38ఖాళీలు

**లింగంపేట :** లింగంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మైనారిటీ బాలుర పాఠశాలలో 120మంది విద్యార్థులకు గాను 82మంది విద్యార్థులు ఎన్‌రోల్ అయ్యారని 38ఖాళీలు ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ జైరాజ్ తెలిపారు. 5, 6, 7వ తరగతిలో ఖాళీలు ఉన్నాయని మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. శనివారం పాఠశాలలో 76మంది విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌లను వైద్యులు వేశారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి సన్నాహాలు

● నాగిరెడ్డిపేట, పోచారంలో 50 గృహాల చొప్పున నిర్మాణాలు ● త్వరలోనే ప్రారంభంకానున్న పనులు

**నాగిరెడ్డిపేట:** మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభం కానున్నట్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు తెలుపుతున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం స్థలాల కేటాయింపుతో పాటు ఇళ్లకు కావాల్సిన భూమిని చదును చేస్తున్నారు. సొంత ఇళ్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తామని ఎన్నికల సమయంలోనే హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ సర్కార్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మండలాల వారిగా మంజూరు చేసింది. మొదటి విడతలో నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో పాటు పోచారం గ్రామాలను ఎంపిక చేసి గ్రామానికి 50 గృహాల చొప్పున మంజూరు చేసింది. ఏడాది క్రితమే ఇళ్లు లేని నిరుపేదల నుంచి డబుల్ బెడ్‌రూమ్ కోసం రెవెన్యూ అధికారులు లబ్ధిదారులను దరఖాస్తులను స్వీకరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించడానికి కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనలేకపోవడంతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులు ముందుకు సాగలేవు. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూమ్ స్థలం సర్వే నెంబర్ 498/4 సర్వేలో రెండున్నర ఎకరాలు, పోచారంలో 261 సర్వే నెంబర్‌లో రెండు ఎకరాల 10 గుంటల భూమిని కేటాయించారు. మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించేందుకు బోధన్ ఎమ్మెల్యే షకీల్ సోదరుడు ముందుకు వచ్చి నిర్మాణం చేపడుతున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు. దీంతో మండల కేంద్రంతో పాటు పోచారం గ్రామంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల స్థలాల్లో భూమిని చదును పనులు వేగవంతంగా చేస్తున్నారు. చదును చేస్తున్న పనులను తహసీల్దార్ మంత్రునాయక్, జడ్పీటీసీ కాశీనారాయణ, టీఆర్ఎస్ అధ్యక్షులు రాంచంద్రారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రెడ్డిలు పనులను పరిశీలించారు. మండల కేంద్రంలో నిర్మించే డబుల్ బెడ్‌రూమ్ ఈప్లెస్ వన్, పోచారంలో వ్యక్తి గతంగా నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి సన్నహాలు ప్రారంభమైనందున స్వంత ఇళ్లు లేని వారిలో సంతోషంగా ఉన్నారు.



పోచారంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల స్థలాలను చదును చేస్తున్న దృశ్యం

### ఇంటర్వ్యూ

**పోచారం ప్రాజెక్టు ద్వారా ఖరీఫ్ సాగుకు నీరు**



కేశవరెడ్డి, నీటి పారుదల శాఖ ఏఈ నాగిరెడ్డిపేట్

**ఆంధ్రజ్యోతి:** పోచారం ప్రాజెక్టులోకి ఎంత నీరు వచ్చింది?

**ఏఈ:** పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.5 పీట్లు (1.820 టీఎంసీ) కాగా ప్రస్తుత ప్రాజెక్టులో నీటి మొత్తం 17 పీట్లు (1.243 టీఎంసీ)లకు చేరింది.

**ఆంధ్రజ్యోతి:** పోచారం ప్రాజెక్టులో ఇన్‌ఫ్లో ఎంత వస్తుంది, ప్రధాన కాలువల ద్వారా ఎంత నీటిని విడుదల చేస్తున్నారు?

**ఏఈ:** శనివారం సాయంత్రం వరకు పోచారం ప్రాజెక్టులోకి 700 క్యూసిక్‌ల నీరు వచ్చిచేరుతుంది. ప్రధాన కాలువల ద్వారా 65 క్యూసిక్ నీరును బయటకు వదులుతున్నాం.

**ఆంధ్రజ్యోతి:** ఖరీఫ్ పంట సాగు కోసం నీరు విడుదల చేశారా?

**ఏఈ:** ఖరీఫ్ పంట సాగు కోసం రైతుల కోరిక మేరకు కలెక్టర్ అదేశాల ప్రకారం శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేశాం.

### లెన్స్ స్టోరీ

**వృథాగా ఉన్న హౌసింగ్ భవనం**



మండల కేంద్రంలో నిర్మించిన హౌసింగ్ కార్యాలయ భవనం వృథాగా పడి ఉంది. మండల కార్యాలయ ఆవరణలో దీనిని నిర్మించారు. గతంలో ఇందిరమ్మ గృహాలు మంజూరైన తమ గృహాలను ఈ మోడల్ హౌజ్‌గా నిర్మించుకోవాలని దీనిని నిర్మించారు. ఈ భవనం నిర్మించి సంవత్సరాలు గడిచిన దీనిని ఉపయోగంలోకి తేవడం లేదు. మండలంలో హౌసింగ్ అధికారులు లేకపోవడంతో దీనిని నిర్మించి వృథాగా వదిలేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి దీనిని ఉపయోగంలో తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**- నాగిరెడ్డిపేట**

## వాడవాడల్లో కొలువుదీరిన గణనాథులు



గాంధారిలో పూజలందుకుంటున్న గణనాథుడు

**ఎల్లారెడ్డి టౌన్ :** జైభోలో గణేష్ మహరాజ్‌కీ జై అంటూ మండపాల సభ్యులు వాడవాడల్లో గణనాథులను ప్రతిష్టించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంతో పాటు మండలంలో వివిధ ప్రాంతాలలో వినాయక ప్రథిమలను శుక్రవారం ఏర్పాటు చేశారు. చిన్న వినాయకుడి నుంచి భారీ వినాయకులను ప్రజలు ప్రతిష్టించారు. ఇళ్లల్లో ప్రజలు ఏకదంతుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మరోవైపు నవరాత్రి ఉత్సవాలకోసం మండపాలలో కొలువుదీరిన వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తాము ఏ పని చేసిన శుభప్రదం కావాలని వినాయకున్ని ప్రార్థించారు.

**లింగంపేటలో..**

**లింగంపేట :**మండలంలో వినాయక చవితి సందర్భంగా మండలంలోని పల్లెపల్లెన, వాడవాడన వినాయకునికి ఘనంగా పూజలు అందుకుంటున్నాడు. మండలంలోని అన్ని గ్రామాల్లో పేద ధనిక తేడాలేకుండా భక్తిశ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి విఘ్నాలు తొలగించాలని వేడుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలంతో పాటు ఆర్యవైశ్యసంఘం, మున్నూరుకాపు, ముదిరాజ్, పద్మశాలి, గౌడ, విశ్వబ్రాహ్మణసంఘాలతో పాటు యూత్‌సభ్యులు 30వరకు వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. బందోబస్తు కోసం మండలానికి 7వ బెటాలియన్ నుంచి 7మంది సిబ్బంది వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

**గాంధారిలో..**

**గాంధారి:** మండలంలో వినాయక చవితి పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో గణేష్ మండపాలను అందంగా అలంకరించారు. వినాయకులను ఊరేగింపుగా తీసుకొచ్చి మండపాల్లో ఏర్పాటు చేశారు. మండపాల వద్దకు భక్తులు చేరుకొని గణనాథునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదల వితరణ చేశారు.

## పోచారం ప్రాజెక్టు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



పోచారం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

**నాగిరెడ్డిపేట్:** ఖరీఫ్ పంట సాగు కోసం పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా శుక్రవారం ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి నీటిని విడుదల చేశారు. పోచారం ప్రాజెక్టులో ఇటీవల కురిసిన వర్షాలనికి 16.5 పీట్ల నీరు వచ్చి చేరడంతో ఆయకట్టు రైతుల కోరిక మేరకు ప్రాజెక్టు నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. ఆయకట్టు రైతుల సాగు కోసం నీటిని విడుదల చేసినట్లు ఈ ప్రాజెక్టు ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు.కార్యక్రమంలో జడ్పీటీసీ కాశీనారాయణ, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, ప్రాజెక్టు ఏఈ కేశవరెడ్డి పాల్గొన్నారు.

## ఇంటర్ కళాశాల క్రీడలకు మైదానాన్ని పరిశీలించిన డీఐఈవో

**కామారెడ్డి:** కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 29నుంచి 31వరకు నిర్వహిస్తున్న ఇంటర్ కళాశాలల క్రీడలు అండర్(19)కు కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్‌బోర్డు అధికారి దాసరి ఒడ్డెన్న, జిల్లా నోడల్ అధికారి నాగరాజులు మైదానాన్ని పరిశీలించారు. మైదానం పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కళాశాలలో రికార్డులను పరిశీలించి అడ్మిషన్స్ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ శేఖ్‌సలామ్‌ను అభినందించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు కొనసాగించాలని విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుచాలని ఆయన ప్రిన్సిపాల్స్‌కు సూచించారు. కాంట్రాక్ట్ లెక్చరర్ల వేతనాలు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన కాంట్రాక్ట్ లెక్చరర్ల వేతనాలు మొత్తం రూ.3కోట్ల50 లక్షలు విడుదలయ్యాయని ఆయన తెలిపారు. కాంట్రాక్ట్ లెక్చరర్ల అటెండెన్స్, అక్విటెన్స్‌ను 28 లోపు డీఐఈవో కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు. జూన్, జులై, అగస్ట్ నెలల వేతనాలను సెప్టంబర్ 5లోపు అందజేస్తామని ఆయన తెలియజేశారు. కార్యాక్రమంలో ప్రిన్సిపాల్ శేఖ్‌సలామ్, పీడీ గంగాధర్, లెక్చరర్లు అలీమ్, దుర్గయ్య, ప్రసాద్, ఇష్రత్, మురళీధర్‌సింగ్, జాన్, కిష్టయ్య ఉన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మైదానాన్ని పరిశీలిస్తున్న డీఐఈవో


**లింగంపేటలో 95.2 వర్షపాతం**

## పాములవాగులో కొట్టుకుపోయి రెండు గేదెల మృతి

**లింగంపేట :** మండలంలో శనివారం రాత్రి 95.2ఎంఎం వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ మోతీసింగ్ తెలిపారు. వర్షానికి చెరువులు,వాగులు పొంగి పారుతున్నాయి, మండలంలోని బాణాపూర్‌కు చెందిన నడిమిటి దుర్గారెడ్డి, సంజీవరెడ్డిలకు చెందిన రెండు గేదెలు పాముల వాగులో వరదకు కొట్టుకుపోయి మృతి చెందినట్లు ఆయన తెలిపారు.

**గాంధారిలో భారీ వర్షం..**

**గాంధారి:** మండలంలో గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం రాత్రి భారీ వర్షం కురవడంతో వాగులువంకలు, చెరువులు, కుంటలు పొంగిపోరులుతున్నాయి. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కుంటలు, చెరువులు పొంగిపొరిలాయి.



బాణాపూర్‌లో మృతి చెందిన గేదెలు

# చిట్టి టైట్ల్స్



రంగులు నింపండి

## టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wrist-watch for a Swiss wristwatch.

## సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


## జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ......................
2. BSTE ▸ ......................
3. TYCI ▸ ......................
4. KTEI ▸ ......................

## జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ......................
2. నంపీడ ▸ ......................
3. విర్ణంస్తీ ▸ ......................
4. ర్లనిక్ష్యం ▸ ......................

## బొమ్మ గీయండి





# పదకొండేళ్లకే నవలా రచన

**చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?**

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.



**పేరు :** శ్రద్ధ ఎస్ ఆంగిరస్
**స్వస్థలం :** బెంగళూరు, కర్ణాటక
**అలవాట్లు :** పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
**ఈ-మెయిల్ :** shraddhaaangaras@outlook.com
**వెబ్‌సైట్ :** shraddhasaangiras.blogspot.in

## నవ్వుల్ నవ్వుల్

**మంత్రి :** నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
**పీఏ :** అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

## ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

## పదాలు కనుక్కోండి


| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| i | z | p | p | x | c | k | y | b | h | i | r | o | x | k |
| w | c | o | l | x | m | l | g | o | k | k | c | m | o | p |
| w | y | r | g | n | u | h | o | k | u | r | j | o | c | s |
| g | o | a | e | t | s | d | r | a | j | f | r | o | w | d |
| r | t | o | m | e | r | x | r | t | k | b | t | y | o | o |
| a | t | e | d | j | o | x | n | l | e | t | r | m | l | o |
| n | z | t | k | s | s | n | q | r | a | t | h | f | f | w |
| d | p | z | v | s | m | n | i | g | h | t | g | o | w | n |
| m | y | l | s | f | a | a | e | j | v | b | v | w | t | d |
| a | c | n | l | j | u | b | n | l | u | n | c | h | w | o |

basket, brook, cloak, cottage, grandma, hood, hungry, lunch, nightgown, wolf, woods, woodsman



## మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



## చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

## జవాబులు

**చెప్పగలరా? :** పాలన

**జంతర్‌మంతర్ :** 1. స్వభావం 2. పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం

**జంబ్లింగ్ వర్డ్స్ :** 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

# డిసెంబరులోగా మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పోచారం

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలోని మిషన్ భగీరథ పనులను ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో శనివారం రెండు జిల్లాల ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి అధికారులతో మిషన్ భగీరథ పనులపై సమీక్షించారు. పనుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతతో పనులు చేయాలన్నారు. డిసెంబర్ చివరి నాటికి పైప్‌లైన్‌లతో పాటు ఉపరితల ట్యాంకుల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. అదనంగా అవసరమైన ట్యాంకుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రధాన పైప్‌లైన్‌లను త్వరగా పూర్తిచేసి గ్రామాలపై దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లోని ఇంటర్‌లింక్ పైపుల నిర్మాణంపై దృష్టిపెట్టాలన్నారు. వచ్చే జనవరి నుంచి అన్ని పట్టణాలు, గ్రామాల్లో మంచినీటిని సరఫరా చేసే విధంగా ఈ పనులను పూర్తి చేయాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదన్నారు. టార్గెట్‌లకు అనుగుణంగా పనులు పూర్తిచేసి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నీళ్లు అందించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అవసరమైన ప్రతిపాదనలు త్వరగా చేయాలన్నారు. వాటికి అనుగుణంగా నిధులు కేటాయించే వి. దంగా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తామ న్నారు. ప్రతి గ్రామానికి కావాల్సినంత నీటిని సరఫరా చేసే విధంగా ట్యాంకుల నిర్మాణం ఉండాలన్నారు. గ్రామాల్లో పనులు ఎలా చే స్తున్నారో వంటి విషయాలను ఎమ్మెల్యేలు, ఎంపీలు అడిగి తెలుసుకున్నారు. ఆయా నియోజకవర్గాల్లో చేస్తున్న పనులపై వారు సమీక్షించారు. నాణ్యతగా ఎక్క డెక్కడ జరగడం లేదో ఆ విషయాలను అధికారులకు వివరించారు. ప్రధాన పైప్‌లైన్‌ల నిర్మాణం సక్రమంగా జరిగే విధంగా చూడాలని వారు కోరారు. మంత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, ప్రభుత్వ విప్ గంపగోవర్దన్, శాసన సభ్యులు హన్మంత్‌షిండే, షకీల్, జీవన్‌రెడ్డి, బిగాల గణేష్‌గుప్తతో పాటు మిషన్‌భగీరథ, గ్రామీణ నీటిసరఫరా విభాగం అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సెపక్‌తక్ర పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

నిజామాబాద్ అర్బన్: ఈనెల 20న హైదరాబాద్‌లోని విక్టరీప్లే గ్రౌండ్‌లో జరిగిన సౌత్‌జోన్ సెపక్‌తక్ర సెలక్షన్‌లలో జిల్లాకు చెందిన నలుగురు క్రీడాకారాలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మహిళా విభాగంలో సీహెచ్ రిక్కిరెడ్డి, ఎం.నందిని, సీహెచ్ సాయిశ్రీ, పురుషుల విభాగంలో అభినవరెడ్డిలు ఎంపికయ్యారు. ఈనెల 28,29,30 తేదీలలో విజయవాడలో సౌత్‌జోన్ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా క్రీడాకారులను జిల్లా సెపక్‌తక్ర అధ్యక్షుడు గాదారి సంజీవ్‌రెడ్డి, అంతర్జాతీయ క్రీడాకారిణి దీపిక, తదితరులు అభినందించారు.

## జూనియర్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్: నాగారంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల (బాలుర)లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రి, సివిక్స్ సబ్జెక్టులు బోధించేందుకు అవుట్ సోర్సింగ్ కింద భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇంగ్లీష్-01, ఫిజిక్స్-02, కెమిస్ట్రీ-01, సివిక్స్-01 ఖాళీలు ఉన్నాయని ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలలో బోధించే విధంగా ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

రుద్రూరు: రుద్రూరు మండలంలోని అంబం(ఆర్) గ్రామ పరిధిలోని సంస్కార్ ఆవరణలో కొనసాగుతున్న కోటగిరి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం నిజామాబాద్, కామారెడ్డి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు సౌకర్యాలు, వసతులపై, భోజనం తీరుపై తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు సరైన వసతులు కల్పిస్తున్నారా..? అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనంతో పాటు విద్యనందించాలని సూచించారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ పాపారావుకు సూచించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రవీందర్‌రెడ్డి, షమీవుల్లా, పాండురంగరావు తదితరులున్నారు.

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి స్వల్పంగా వరద నీరు



1069 అడుగుల వద్ద శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం

మెండోర : ఉత్తర తెలంగాణ జిల్లాలకు వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకో వరద నీరు స్వల్పంగా చేరుతోందని ప్రాజెక్టు ఏఈఈ రామారావు శనివారం తెలిపారు. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు విష్ణుపురి, బాలేగావు చిన్న చిన్న ప్రాజెక్టులు పూర్తిగా నిండయని తెలిపారు. దీంతో ఆ ప్రాజెక్టుల నుంచి వచ్చే వరద నీరు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోందని తెలిపారు. ఒక జైక్వాడ్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 102 టీఎంసీలు కాగా శనివారం సాయంత్రానికి 77 టీఎంసీలు నీటి మట్టం చేరిందని అన్నారు. జైకాడ్ ప్రాజెక్టు నిండితేనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా వచ్చే చేరే అవకాశాలు ఉంటాయని చెప్పారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగుల (90 టీఎంసీలు ) కాగా శనివారం సాయంత్రానికి 1069 అడుగుల (26.645 టీఎంసీలు ) నీటి నిల్వ ఉందని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1074.30(38.076 టీఎంసీలు) అడుగుల నీటి నిల్వ ఉందని తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి ప్రాజెక్టులోకి 19.676 టీఎంసీల నీరు వచ్చి చేరిందని వివరించారు.

## పాలజ్ గణేష్ మందిరంలో మెండోర విద్యార్థిని నాట్య ప్రదర్శన

భీంగల్ : మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పాలజ్‌లో శుక్రవారం రాత్రి భీమ్‌గల్ మండలం మెండోర గ్రామానికి చెందిన కుంట హర్షిత భరత నాట్యం చేసి అక్కడి ప్రజల్ని ఆకట్టుకుంది. నిజామాబాద్‌కు చెందిన అభినయ నాట్యమండలికి చెందిన దేవులపల్లి ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో పాలజ్ చెక్క గణపతి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక నాట్యప్రదర్శన నిర్వహించినట్లు హర్షిత తండ్రి కుంట శ్రీనివాస్ తెలిపారు. నాట్య ప్రదర్శనతో భక్తుల్ని, ప్రజల్ని అలరించడంతో ప్రత్యేక ప్రతిభ కనబర్చిన హర్షితకు ఆలయ, గణేష్ మండలి సభ్యులు మెమొంటోతో సత్కరించినట్లు తెలిపారు.



నాట్య ప్రదర్శనలో హర్షిత

# సెప్టెంబర్ 18 నుంచి చీరల పంపిణీ

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్



వీసీలో పాల్గొన్న ఇన్‌చార్జి కలెక్టర్, అధికారులు

**బాన్సువాడటౌన్:** కోఠి-సుల్తాన్‌బజార్ ఈ పేరు వినగానే హైదరాబాదులోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం అని మనకు తెలుసు. అచ్చు అలాగే బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడ రోడ్డు తయారైంది. రోజు సాయంత్రం విపరీతంగా రద్దీ ఉంటుంది. ఇసుకేస్తే కూడా రాలనంత జనం, వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. సాయంత్రం 4గంటల సమయంలో ఈరోడ్డు గుండా ప్రయాణం చేయాలంటేనే తలప్రాణం తోకకు వస్తుంది. రోడ్డుకిరువైపులా కూరగాయల విక్రయాలు, పండ్లబండ్లు, దుకాణాలు ఇవన్నీ వ్యాపారులు ఇక్కడే ఏర్పాటు చేసుకుంటున్నారు. బస్టాండుకు సమీపంలో ఉండడంతో ఇతర గ్రామాలకు వెళ్లే వారు సైతం కూరగాయలు, పండ్లను కొనుగోలు చేసుకుంటున్నారు. దీంతో పాత బాన్సువాడ రోడ్డు సాయంకాల సమయంలో విపరీతమైన రద్దీతో సందడి సందడిగా కనబడుతుంది. ఈ సమయంలో ద్విచక్రవాహనం కానీ, కార్లు కానీ ఒక ఇంచుకూడా ముందుకు కదలలేని పరిస్థితులు ఉంటాయి. ఎందుకంటే ఇష్టారీతిన కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడం, దీనికి తోడుగా ఇష్టారీతిన వాహనాల పార్కింగ్ కూడా కారణం అవుతుంది. దీంతో వాహన, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గంటల తరబడి ఈ రోడ్డుపై ట్రాఫిక్‌జాం అవుతుంది. సంబంధిత శాఖ అధికారులు కూరగాయల వ్యాపారులకు పలుమార్లు హెచ్చరించినప్పటికీ వారి తీరు మాత్రం మారడం లేదు. దీంతో పాతబాన్సువాడరోడ్డు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. వర్షం కురిసినప్పుడు అయితే ప్రజలు పడే కష్టాలు అంతా ఇంతా కావు. రోడ్డుపైనే వర్షపు నీరు నిలుస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పాతబాన్సువాడ రోడ్డులో రద్దీని నియంత్రించడానికి ట్రాఫిక్ పోలీసులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ చోరీ

**పిట్లం:** పిట్లం మండల కేంద్ర సమీపాన వ్యవసాయ భూములలో గల రెండు ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి దుండగులు శుక్రవారం రాత్రి ఆయిల్ - కాపర్ వైర్‌ను దొంగిలించారు. పిట్లం గ్రామానికి చెందిన హన్మప్ప, సిద్దప్ప అను వ్యవసాయ పొలాల వద్ద పంట సాగు విద్యుత్ సౌకర్యం కొరకు లక్షల రూపాయ ల వ్యయంతో ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసుకోగా గుర్తు తెలియని దుండగులు వాటిని ధ్వంసం చేసి విలువైన సామాగ్రిని దొంగిలించారు విషయం తెలిసిన విద్యుత్‌శాఖ ఏఈ నాందేవ్ పిట్లం మండల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



నేల మీద పడవేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లు

## డివిజన్‌లో కొలువుదీరిన గణనాథులు



బీర్కూర్‌లో కొలువుదీరిన గణపయ్య



మద్నూర్‌లో..

**బాన్సువాడ/బీర్కూర్/మద్నూర్/పిట్లం/బాన్సువాడటౌన్ జుక్కల్:** బాన్సువాడ డివిజన్‌లోని జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, పెద్దకొడగల్, పిట్లం, నిజాంసాగర్, బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాలలోని గ్రామాలలో శుక్రవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గణనాథులకుప్రత్యేక పూజలు నిర్వహించి కొలువుదీరారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలు తమతమ ఇంట్లో మట్టివినాయకులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. సప్పటి ఉండ్రాలను, తాలుకల పాశాన్ని, ఎలక్కాయలను నైవేద్యాలుగా సమర్పించారు. వెంకాయపువ్వు, టేకు పువ్వు, పత్రి, గర్క, ఇంపల చెట్లతో అలంకరించి మంగళహారతులు ఇచ్చి గణనాథులను ప్రతిష్ఠించడం జరిగింది. యువకులు యువజన సంఘాలుగా ఏర్పడి ప్రతీ సంవత్సరం గణనాథులను ప్రతిష్ఠించి తమ మొక్కులను తీర్చుకుంటారు. అదేవిధంగా పట్టణాలు, మండలాలు, గ్రామీణ ప్రాంతాల ప్రధాన వీధులలో యువత వినాయకుడి ప్రతిమలను ప్రతిష్ఠించి పదకొండు రోజుల పాటు మండపాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతారు. చిన్నారులు గణపతిబప్పా మోరియా అంటు ఉత్సాహంగా స్టెప్పులు వేస్తు, బాజాభజంత్రీలతో మండపాల వద్ద గణనాథులకు స్వాగతం పలికారు. వర్షం పడుతున్నప్పటికి గణనాథులను ట్రాక్టర్‌లలో తీసుకవచ్చి ప్రతిష్ఠించారు. ప్రజలు పదకొండు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేపడుతారు. ఉదయం, సాయంత్రం మండపాల వద్ద ప్రత్యేక పూజలు, తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. మద్నూర్ మండల కేంద్రం లోఎంపీటీసీ లక్ష్మన్, గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. జుక్కల్ మండలంలో సర్పంచ్ బొల్లిగంగాధర్, పద్మవతి, వెంకట్‌గౌడ్, వెంకటరమణ సూర్యగొండ, సుంకరి వెంకటి, సంగుభాయి, ఎంపీపీ బస్వంత్ శెట్కార్, జెడ్పీటీసీ మాధవ్‌రావు దేశాయి, మద్నూర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ కె.సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్‌లో ..



జుక్కల్‌లో..





పిట్లంలో..



బాన్సువాడలో వినాయక విగ్రహ ఊరేగింపు

## పిట్లం మండలంలో 40.6 మి.మీ వర్షపాతం

**పిట్లం:** పిట్లం మండలంలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం వరకు కురిసిన వర్షపాతం 40.6మీ.మీ గా నమోదు అయినట్లు మండల వాతావరణశాఖ అధికారి సైదాచారి తెలిపారు. మండలంలో ప్రతీ గ్రామంలో ఈ వర్షపాతం నమోదు అయిందని అన్నారు. రాత్రి కురిసిన వర్షానికి పిట్లంలోని చెరువులు, కుంటలలో భారీగా నీరు చేరడంతో రైతన్నల ఆశలు చిగురించాయి.

ఇంటర్వ్యూ

## రైతుల సమగ్ర సర్వే 90శాతం పూర్తి చేశాం



మారుతి పటేల్, వీఆర్వో మద్నూర్

**ఆంధ్రజ్యోతి:** రైతుల సమగ్ర సర్వే ఎంత వరకు పూర్తిచేశారు ?

**వీఆర్వో:** ఇప్పటి వరకు 90శాతం రైతుల భూముల సర్వేలను పూర్తిచేసి ఫీడింగ్‌కు సిద్దంగా ఉంచాం.

**ఆంధ్రజ్యోతి:** మీరు ఎన్ని గ్రామాలకు ఇన్‌చార్జ్‌గా ఉన్నారు? ఆ గ్రామాల్లో ఎన్ని రైతు ఖాతాలు ఉన్నాయి?

**వీఆర్వో:** మద్నూర్‌తో పాటు వాడి ఫత్తేపూర్, రెండు గ్రామాల పరిధిలో 1380 రైతు ఖాతాలు ఉన్నాయి.

**ఆంధ్రజ్యోతి:** ఇప్పటి వరకు ఎన్ని ఖాతాల రైతుల వివరాలను సేకరించారు ?

**వీఆర్వో:** మద్నూర్‌లో 600, వాడి ఫత్తేపూర్‌లో 165 రైతుల ఖాతాల వివరాలను సమగ్రంగా సేకరించి సిద్దం చేశాం.

**ఆంధ్రజ్యోతి:** ఎప్పటిలోగా రైతు సమగ్ర సర్వే పూర్ధి చేస్తారు ?

**వీఆర్వో:** మరో నెల రోజుల్లోగా రైతుల సమగ్ర సర్వే పూర్తి చేసి ఆన్‌లైన్‌లో ఫీడింగ్ చేయడం జరుగుతుంది.

లెన్స్ స్టోరీ

## పాఠశాలకు దారేదీ?



పాఠశాల ముందు ఉన్న దారి ఇలా..

మద్నూర్ మండలంలోని మారుమూల గ్రామం రాచూర్ ప్రభుత్వ పాఠశాలకు వర్షాకాలంలో దారి లేకపోవడంతో గ్రామంలోని ఇరుకురోడ్డు గుండా పిల్లలు పాఠశాలకు రావాల్సి వస్తుంది. గ్రామానికి చివరన పాఠశాల నిర్మించినప్పటికీ పాఠశాలకు ఎదురుగా వ్యవసాయ భూములు ఉన్నందునా దారి లేకపోవడంతో విద్యార్థులు గ్రామంలోని ఇరుకు రోడ్డు గుండా పాఠశాలకు రావాల్సివస్తుంది. అధికారులు పాఠశాలకు దారి వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. (-మద్నూర్)

# ప్రమాదపు అంచున ప్రయాణం

● బ్రిడ్జీలకు ఇరువైపుల కోతకు గురైన రోడ్లు ● ఇబ్బందుల్లో వాహనదారులు ● పట్టించుకోని అధికారులు




వంతెన రోడ్డు ఇరువైపుల కోతకు గురైన దృశ్యం

**మద్నూర్:** రోజుకు వేలాది వాహనాలు పలు రాష్ట్రాలకు రాకపోకలు సాగించే రహదారిపై ఉన్న వంతెనలు వద్ద ప్రయాణం ప్రమాదంగా మారింది. మద్నూర్ మండలం గుండా వెళ్లే జాతీయ రహదారిపైన సుమారు మూడు, నాల్గు వంతెనలు ఉన్నాయి. ఈ వంతెనలు నిజాం కాలంలో నిర్మించినవి కావడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి. నేటికి ఆ వంతెనలపై నిత్యం వేలాది వాహనాలు ఇతర రాష్ట్రలకు రాకపోకలు సాగిస్తున్నాయి. రాజులా వాగు ప్రవహించే వంతెనకు ఇరువైపులకు రాహదారి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. అధికలోడు ఉండే పెద్ద వాహనాలు ఈ రహదారి గుండా వెళ్లాలంటే ప్రమాదం అంచునా ప్రయాణించాల్సిందే. వంతెనకు ఇరువైపులా ఉన్న మొరం వర్షం నీళ్లలో కోతకు గురి కావడం వల్ల భారీ వాహనదారులు భయందోళన చెందుతన్నారు. రాత్రివేళ వాహనాలు కొద్దిగా రోడ్డు పక్కకు జరిగినా వాగులో పడిపోవాల్సిందే. పలుమార్లు ఈ వంతెనపై నుంచి వాహనాలు పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తుగా మరమ్మతులు చేయించాలి. నిజాంకాలంలో నిర్మించినటువంటి వంతెనలు శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు ఇరుకుగా మారడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఏ సమయంలో ప్రమాదం ముంచుకు వస్తుందోనని వాహనదారులు బిక్కుబిక్కుమంటు వంతెనపై నుంచి దాటాల్సి వస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పంధించి వంతెనకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## చెరువును తలపిస్తున్న రంగాజీనగర్ కాలనీ

**బీర్కూర్:** బీర్కూర్, నసురుల్లాబాదు మండలాల్లో శుక్రవారం భారీవర్షం కురిసింది. 38.4 మీ.మీ వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆయా గ్రామాల్లోని పురాతన ఇళ్లు కూలిపోయాయి. ఇలాగే వర్షాలు కురిస్తే పురాతన ఇళ్లు నేలమట్టం అవుతాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక బీర్కూర్ మండల కేంద్రంలోని రంగాజీనగర్ కాలనీ పరిస్థితి మరి అధ్వానంగా మారింది. ఈ కాలనీలో వరద నీరు భారీగా చేరి చెరువును తలపిస్తుంది. ఇక బీర్కూర్ నుంచి నసురుల్లాబాద్ వరకు గల ప్రధాన రహదారి భారీవర్షంతో చిన్నాభిన్నమైంది. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



రంగాజీ నగర్ కాలనీలో వర్షపు నీరు

## బాన్సువాడలో ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్ష

**బాన్సువాడటౌన్:** బాన్సువాడ-నిజామాబాద్ రూట్‌లో సింగిల్ క్రూ ఓటీ డ్యూటీలుగా మార్చిన ఎక్స్‌ప్రెస్ సర్వీసులను యథావిధిగా స్పెషల్ ఆఫ్ సర్వీసులుగా నడపాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆర్టీసి డిపో ముందు ఏర్పాటు చేసిన శిభిరంలో భైఠాయించి యాజమాన్యానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యునియన్ నాయకుడు గిరి మాట్లాడుతూ యాజమాన్యం కార్మికులపై పనిభారం మోపుతుందని మండిపడ్డారు. యజమాన్యం దిగి వచ్చేవరకు రిలే దీక్షలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు కూడా పూనుకుంటామని ఆయన తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో రాములు, మల్లయ్య, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



రిలేదీక్షలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులు

## గంగమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

**బీర్కూర్:** మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో గంగమ్మగుడి నిర్మాణం కోసం శుక్రవారం టీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్థానికుల కోరిక మేరకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి గంగమ్మ గుడి నిర్మాణం కోసం రూ. 3లక్షలు, చించోల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ. 10లక్షల మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్, సర్పంచ్ గంగోండ, టీఆర్ఎస్ నాయకులు అంబయ్య, పుల్లేన్ బాబు, పల్లికోండ సాయిబాబా, హన్మంతు, చందు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న దృశ్యం

## పిల్లలందరికీ ఎంఆర్ టీకాలు వేయిస్తున్నాం

● మండల వైద్యాధికారి దిలీప్‌కుమార్

**బీర్కూర్:** 9నెలల నుంచి 15సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఎంఆర్ టీకాలను వేయిస్తున్నామని మండల వైద్యాధికారి దిలీప్‌కుమార్ తెలిపారు. శనివారం నసురుల్లాబాదు మండలం బొమ్మన్‌దేవుపల్లి గ్రామంలో ఎంఆర్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ పిల్లలకు ఎంఆర్ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సత్యనారాయణ, అంగన్‌వాడి సిబ్బంది, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**బిచ్కుంద మండలంలో..**

**బిచ్కుంద:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దు మీడియం పాఠశాలలో చిన్నారులకు రూబెల్లా వ్యాక్సిన్ టీకాలు వేశారు. శనివారం మండల అధికారులు తహాశీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో ఆధ్వర్యంలో వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది తట్టు నివారణ కోసం ముందస్తు జాగ్రత్తగా టీకాలను వేశారు. ప్రభుత్వం 9నెలల నుంచి 15సంవత్సరాల లోపు వయస్సు గల వారికి తట్టు, పొంగు వ్యాధులు సోకకుండా ముందస్తుగా రూబెల్లా టీకాలను వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతీ విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలకు రూబెల్లా టీకాలను వేయించాలని వారు కోరారు. ఈ టీకా వేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు కలగవని, సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ఎటువంటి భయందోళనలు చెందకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోవర్ధన్, ఎంపీడీవో సాయిబాబా, ఎంఈవో బాబురావు, ఉర్దూపాఠశాల చైర్మెన్ ఖలీంపటేల్, డా. శ్రీనివాసగుప్త, మండల వైద్యఆరోగ్య బోధకుడు దస్తీరాం, వైద్యసిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

## ఎన్‌పీఆర్‌డీ మహాసభలను జయప్రదం చేయండి

● జాతీయ దివ్యాంగుల హక్కుల జిల్లా అధ్యక్షుడు పొట్టి గంగాధర్

**బాన్సువాడ:** దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పీఆర్‌డీ తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభలు 27 నుంచి 29 తేదీలలో సంగారెడ్డిలో జరుగనున్నాయని ఈ సభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు పొట్టి గంగాధర్ తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు దేశవ్యాప్తంగా ఒకే పింఛన్ విధానం కోసం విద్యా, ఉద్యోగాల్లో 4శాతం రిజర్వేషన్ల సాధన కోసం పోరాటం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు జాతీయ నాయకులు 32జిల్లాల నుంచి వికలాంగుల ఉద్యమ నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలకు పెద్దసంఖ్యలో జిల్లాలోని వికలాంగులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram city union finance Ltd. I, Nizamabad branch, Dist. Nizamabad agreed to accord loan to Konthamwar Venkatesh s/o Kothamwar Gangadhar R/o H.o. 1-104 Madnoor Village and Mandal, District Kamareddy by mortgage of the schedule reffered plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below infavour of my client company. If any person having any title, claim, or objection of what so ever nature may put forth their claims before me within 7 days of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice.

Schedule of the Property

The ExistingAgricultural land lies in Sy.No.749 to the extent of Ac.0-02 gts situted at Madnoor village Shivar, Madnoor Mandal, District Kamareddy (Subject matter of the Sale Deed Doct. No.2848/2010 Dt.24-12-2010 SRO Bichkunda). Bounded by North: Land of Bharath, South: Land of PWD Road, East: Land of Pakala Malanna West: Land of Bharath

**R. Jagadishwer Rao** B.Com,LLB.,
Advocate, H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

# ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


## కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

### జాతీయం

#### కొత్త నోట్ల విడుదల



**గాం**ధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

#### ట్రిపుల్ తలాక్ చెల్లదు

**ట్రి**పుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

### అంతర్జాతీయం

#### 'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

**ప్ర**ఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీపడి 10-4తో విజయం సాధించాడు.

#### చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



**ప్ర**పంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

### రాష్ట్రీయం

#### ఎలిమినేడులో వైమానిక పార్కు

**తె**లంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

#### దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

**ఎ**స్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

### పురస్కారం

#### జాతీయ క్రీడా అవార్డులు

**కేం**ద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

**రాజీవ్ ఖేల్‌రత్న..**



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

**ద్రోణాచార్య...**

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

**అర్జున..**

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, ఖుష్బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

**ధ్యాన్‌చంద్..**

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

#### కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



**తె**లంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

#### ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

**హై**దరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

#### కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

## స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

**సాం**కేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

**ఫైబర్ సిమెంట్ బోర్డులు:** పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని

## ఫైబర్ సిమెంట్ బోర్డులు



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

**లక్షణాలు:** ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

**వినియోగం:** ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

**యంత్ర పరికరాలు:** ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

**తయారీ:** నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

**మార్కెటింగ్:** ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

**పరిశ్రమ వివరాలు:**

**ఉత్పత్తి సామర్థ్యం:** రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


**పరిశ్రమ వ్యయం:** రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

# What is the total number of...

## QUANTITATIVE APTITUDE

**Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.**

**Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees**




| Departments | Male | Female |
|---|---|---|
| Content | 7 | 18 |
| Typing | 2 | 3 |
| Account | 7 | 8 |
| Production | 2 | 3 |
| Selling | 19 | 6 |
| HR | 4 | 8 |

1. What is the total number of males working in all the departments together?
   (1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
   (1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
   (1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
   (5) None of these
4. In which department is the lowest number of Females working?
   (1) Content (2) Production (3) HR
   (4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
   (1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
   (5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
   (1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
   (5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
   (1) 40 (2) 400 (3) 5040 (4) 2520
   (5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
   (1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
   (1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business. After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
    (1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
    (4) ₹ 32,200 (5) ₹ 34,280

**Direction (11-15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.**

**Give Answer if**

(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$

(5) $x = y$ or Relation between $x$ and $y$ cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
    II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



**B. Krishna Kishore**
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

## RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
    II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
    II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
    II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
    II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

## Answers With Explanation

**(1-5):**

1. (3) Required total
   $= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
   $= 28 + 80 + 140 + 160 + 380 + 200$
   $= 988$
2. (4) Required no. of female in HR department
   $= 600 \times \frac{8}{12} = 400$
3. (1) Required ratio
   $= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
   $= 160 : 380$
   $= 8 : 19$
4. (1) No. of females working in Content department
   $= \frac{100}{25} \times 18 = 72$
   Production department
   $= \frac{400}{5} \times 3 = 240$
   HR department $= \frac{600}{12} \times 8 = 400$
   Account department $= \frac{300}{15} \times 8 = 160$
   ∴ Required answer is Content department
5. (5) Required total
   $= 100 + 200 + 300 + 400 + 500 + 600$
   $= 2100$
6. (4) Let he should pay ₹ $x$ at the third year.
   ATQ,
   $x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
   $\Rightarrow x = 3993 - 1210 - 1100$
   $\Rightarrow x =$ ₹ 1683
7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
   Required no. of words
   = No. of arrangement of 10 letters, taking 4 at a time.
   $= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
   $= 5040$
8. (3) Here, n(s) = 10 + 25 = 35
   and n(E) = 10
   So, P (E) $= \frac{n(E)}{n(S)}$
   P (getting a prize) $= \frac{10}{10 + 25}$
   $= \frac{10}{35} = \frac{2}{7}$
9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
   A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place.
   Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
   There are: 23875, 32875, 28375, 82375.
10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
    After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
    Total investment made by Bipin
    = 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
    Total investment made by Lucky
    = 625000 × 7 = ₹ 43,75,000
    Let the number of months for which Jawed made the investment be ₹ $a$
    Ratio of profits
    = 3900000 : 4375000 : 500000 $a$
    = 156 : 175 : 20$a$
    Let the total profits be ₹ $b$
    Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
    $\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
    and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
    Solving these two equations we get,
    $a = 6$
    and $b =$ ₹ 1,08,240
    Profit made by Jawed
    = 108240 – 37440 – 42000
    = ₹ 28,800

**(11-15):**

11. (5) I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
    $\Rightarrow 35x = -70$
    $\Rightarrow x = -2$
    II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
    $\Rightarrow 3y = -7$
    $\Rightarrow y = \frac{-7}{3}$
    Clearly, $x > y$
12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
    $\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
    $\Rightarrow 6x + 6 = 8$
    $\Rightarrow 6x = 2 \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
    II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
    $\Rightarrow y^3 = 16.95 - 15.32$
    $\Rightarrow y^3 = 1.63 \Rightarrow y = \sqrt[3]{1.63}$
    Clearly, $x < y$
13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
    $\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \Rightarrow \frac{1363}{6} = x^3$
    $\Rightarrow x^3 = 227.16$
    II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
    $\Rightarrow y^3 = \frac{589}{4} \Rightarrow y^3 = 147.25$
    Clearly, $x > y$
14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
    $\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
    $\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
    $\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
    $\Rightarrow (2x - 3)(x - 4) = 0$
    $\Rightarrow x = \frac{3}{2}, 4$
    II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
    $\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
    $\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
    $\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
    $\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
    $\Rightarrow y = \frac{3}{2}, 1$
    Clearly, $x \geq y$
15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
    $\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
    $\Rightarrow x^{\frac{7}{5} + \frac{3}{5}} = 169 \times 9$
    $\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
    $\Rightarrow x^2 = 169 \times 9 \Rightarrow x = 39 - 39$
    II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
    $\Rightarrow y^{\frac{1}{2} + \frac{1}{2}} = \frac{273}{7} \Rightarrow y = 39$
    Clearly, $x \geq y$

## ఉద్యోగాలు

### గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం ఖాళీలు:** **151**

**ఎస్ 5 గ్రేడ్ పోస్టులు**

**ఫోర్‌మన్**

**విభాగం:** ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40

**అర్హత:** 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి

**విభాగం:** ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35

**అర్హత:** ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ) పూర్తిచేసి ఉండాలి

**జూనియర్ కెమిస్ట్** **ఖాళీలు:** 12

**అర్హత:** 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి

**జూనియర్ సూపరింటెండెంట్**

**విభాగం:** అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5

**అర్హత:** 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

**ఎస్ 3 గ్రేడ్ పోస్టులు**

**అసిస్టెంట్**

**విభాగం:** స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15

**అర్హత:** 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్

**అకౌంట్స్ అసిస్టెంట్** **ఖాళీలు:** 24

**అర్హత:** 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి

**మార్కెటింగ్ అసిస్టెంట్** **ఖాళీలు:** 20

**అర్హత:** 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి

**వయసు:** దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు

**ప్రొబెషన్:** ఏడాది

**ఎంపిక:** రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా

**దరఖాస్తు ఫీజు:** రూ.50

**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 15

**వెబ్‌సైట్:** www.gailonline.com

## అడ్మిషన్స్

### ఎన్ఐఇఎల్ఐటి

**నేషనల్** ఇన్‌స్టిట్యూ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

**కోర్సు ప్రారంభం:** సెప్టెంబరు 25 నుంచి

**అర్హత:** బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత

**వెబ్‌సైట్:** http://nielit.gov.in/calicut

### మేనేజ్

**నేషనల్** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ ) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

**కోర్సు వ్యవధి:** రెండేళ్లు

**అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.

**దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ:** 2018 జనవరి 1


**వెబ్‌సైట్:** www.manage.gov.in

# జలాశయాలకు జలకళ

**ఆంధ్రజ్యోతి, కామారెడ్డి :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు చిన్న నీటి ప్రాజెక్టులు, జలాశయాలు, చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయి. కళ్యాణి, సింగీతం లాంటి జలాశయాలతో పాటు చెరువులు వరద నీటితో నిండిపోవడమే కాకుండా అలుగులు పారుతున్నాయి. వీటితో పాటు ప్రధాన జలాశయాలు అయిన నిజాంసాగర్, పోచారం, కౌలాస్‌నాలా లాంటి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి వర్షపు నీరు వచ్చి చేరుతుంది. ఉమ్మడి జిల్లాలకు వరప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి 1029 క్యూసెకుల్లా వరద నీరు వస్తోంది. 17.5 టీఎంసీల ప్రాజెక్టు సామర్థ్యం కాగా ప్రస్తుతం 2.255 టీఎంసీల నీరు ప్రాజెక్టులో ఉంది. నిజాంసాగర్ ప్రాజెక్టు దిగువన గల సింగీతం, కళ్యాణి రిజర్వాయర్లు పూర్తిగా నిండుకున్నాయి. రిజర్వాయర్ల అలుగులు పారుతుండడంతో జలకళను సంతరించుకుంటున్నాయి. రిజర్వాయర్ల నుంచి నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి వదులుతున్నారు. అదే విధంగా నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు 27 అడుగుల సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 17 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతం నుంచి 7000 క్యూసెకుల్లా ఇన్‌ఫ్లో వరద నీరు ప్రాజెక్టులోకి వస్తుంది. జుక్కల్ మండలంలోని కౌలాస్ నాలా ప్రాజెక్టు 458 మీటర్ల సామర్థ్యం ఉండగా భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 455.30 మీటర్ల వరకు నీరు ఉంది. ఎగువ ప్రాంతంనుంచి 288 క్యూసెకుల్లా ఇన్‌ఫ్లోవస్తోంది.



నిండుకున్న పోచారం ప్రాజెక్టు



కామారెడ్డి మండలం టేక్రియాల్ చెరువు నిండుకున్న దృశ్యం

### పంటలకు నీటి విడుదల..

జిల్లాలో కురుస్తున్న వర్షాలకు చిన్న నీటి పారుదల ప్రాజెక్టులైన పోచారం, కౌలాస్‌నాల ప్రాజెక్టులోకి బారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఇప్పటికే ఈ రెండు ప్రాజెక్టులు సామర్థ్యానికి దగ్గరంలో నీటి మట్టం వచ్చింది. పోచారం ప్రాజెక్టులు ప్రస్తుతం 17.4 అడుగుల వరకు వరద నీరు ఉండడంతో ఈ ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా ఆయకట్టు పంటలకు సాగు నీటిని అధికారులు వదులుతున్నారు. అధికారికంగా ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని వదిలారు. అదే విదంగా జుక్కల్‌లోని కౌలాస్‌నాల ప్రాజెక్టులో ప్రస్తుతం 455.30 మీటర్లలో నీటి మట్టం ఉండడంతో ఆయకట్టు పంటలకై సాగు నీటిని ప్రాజెక్టు ద్వారా అధికారులు వదులుతున్నారు.

### 62.1 మి.మీల వర్షపాతం నమోదు..

జిల్లాలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురవడంతో 62.1 మి.మీల వర్షపాతం నమోదైంది. మండలాల వారిగా నమోదైన వర్షపాతం ఇలా ఉంది. పట్టణంలో 47.2 మి.మీలు, బాన్సువాడ మండలంలో 44.4 మి.మీలు, బీర్కూర్‌లో 38.8 మి.మీల, భిక్కనూరు మండలంలో 35.6మి.మీల, సదాశివనగర్‌లో 116.8 మి.మీల వర్షపాతం నమోదైంది. మాచారెడ్డి మండలంలో 117.42మి.మీల, గాంధారిలో 80.4మి.మీల, పిట్లంలో 40.6మి.మీల, నాగిరెడ్డిపేటలో 62.4మి.మీల, ఎల్లారెడ్డిలో 68.2మి.మీల, నిజాంసాగర్‌లో 56.8మి.మీల, మద్నూర్‌లో 50.2మి.మీల, తాడ్వాయిలో 51.6మి.మీల, లింగంపేట్‌లో 95.2మి.మీల, బిచ్కుందలో 44.80మి.మీల, దోమకొండలో 45.6మి.మీల, జుక్కల్‌లో 59.6మి.మీల, వర్షపాతం నమోదైంది.

### నీట మునిగిన పంటలు..

జిల్లాలో కురిసిన భారీ వర్షానికి చెరువులు, కుంటలు పొంగిపొరులుతుండడంతో దిగువన ఉన్న పంట పొలాల్లోకి బారీగా వరద నీరు చేరడంతో పొలాలు నీటిలో మునిగాయి. ప్రధానంగా సదాశివనగర్, మాచారెడ్డి, రామారెడ్డి, కామారెడ్డి, మద్నూర్, జుక్కల్, పిట్లం తదితర మండలాల్లో వరితో పాటు సోయా పంటలు నీట మునిగాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీట మునిగిన పంటలు ఎక్కడ పడవుతాయోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదాశివనగర్ మండలం, మాచారెడ్డి మండలాల్లో బారీగా వర్సాలు కురవడంతో వరి పంటలు పెద్ద మొత్తంలో నీటమునిగాయి.

### సాగర్ రైతాంగానికి ఊరట..

**నిజాంసాగర్ :** ఉమ్మడి జిల్లాల వర ప్రదాయిని అయిన నిజాంసాగర్ రైతంగానికి సింగీతం వరద నీరు ఊరటనిస్తోంది. ఉమ్మడి జిల్లాల రైతంగానికి సాగునీరు అందించే నిజాంసాగర్‌ప్రాజెక్టులోనికి ఆశించిన మేరకు నీటి నిల్వలు రాలేకపోయాయి. దీంతో ప్రాజెక్టును నమ్ముకున్న 323 గ్రామాల రైతులు ఆందోళన చెందుతూనే ఉన్నారు. ఖరీఫ్‌సీజన్ చివరి మాసంలో భారీ వర్షాలు శుక్ర, శని వారాలలో కురుస్తుండడంతో సింగీతం రిజర్వాయర్‌లోనికి భారీ వరద నీరు వస్తూనే ఉంది. ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద నీటిని సింగీతం రిజర్వాయర్ వరద గేట్లను ఎత్తి 1275 క్యూసెక్కుల వరద నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోనికి మళ్లిస్తున్నారు. నిజాంసాగర్ ప్రదాన కాలువ ద్వారా ఉరకలు వేసే వరద నీటితో నిజాంసాగర్ ప్రధానకాలువకు అనుసంధానంగా ఉన్న డిస్ట్రిబ్యూటర్ల ద్వారా ఆయకట్టు రైతులు చెరువులు నింపుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు లోనికి ఎగువ ప్రాంతాల నుండి 1029క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో క్రమేనా నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి నిల్వలు పేరుగుతూనే ఉన్నాయి. నిజాంసాగర్‌ప్రాజెక్టు నీటి సామర్థ్యం 1405 అడుగులకు గాను 1384.42అడుగుల నీటి సామర్థ్యానికి చేరుకుని 2.555టిఎంసీల నీటి సామర్థ్యానికి చేరుకుంది. మంజీరా ఉపనది పైనా నిర్మాణం చేపట్టిన కళ్యాణి రిజర్వాయర్‌లో పూర్తినీటి సామర్థ్యాన్ని నిలువ చేస్తూ ఎగువ ప్రాంతాల నుండి వచ్చే 179క్యూసెక్కుల వరద నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోనికి మళ్లిస్తున్నారు. నిజాంసాగర్ నాన్‌కమాండ్ ఏరియాలోని నల్లవాగు మత్తడి లోనికి ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు వస్తుండడంతో వరద నీరు మంజీరానదిలోకి ఉరకలు వేస్తు ఉంది. ఆలస్యంగా వర్షాలు కురుస్తుండడంతో వాగులు, వంకలు, సింగీతం, కళ్యాణి రిజర్వాయర్‌లతో పాటు మంజీరా ఉపనదిలో పోంగి పొర్లుతు వరద నీరు మంజీరా నదిలోనికి ఉరకలు వేస్తూ ఉంది. నిజాంసాగర్ ఆయకట్టు కిందరైతులు 2లక్షల 8వేల ఎకరాల్లో వరి పెర్లు వేసుకోవడంతో ఆలస్యంగా కురిసిన వర్షాలు రైతులకు ఊరటనిచ్చాయి.

## జలాశయాల వద్ద అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ సత్యనారాయణ

**నిజాంసాగర్ :** ఆలస్యంగా కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయాలతో పాటు చెరువులోనికి వరద నీరు వచ్చి చేరుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. శనివారం సింగీతం, ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి ప్రాజెక్టులలో నీటి నిల్వలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మరో రెండు, మూడురోజుల్లోగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, నీటిపారుదలశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మిషన్ కాకతీయ పథకం కింద మరమ్మతులు చేపట్టిన చెరువుల వద్ద ప్రమాదఘటికలు ఉన్నచోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. సింగీతం రిజర్వాయర్ అంచున పర్యటకులు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలో సదాశివనగర్, మాచారెడ్డి ప్రాంతాలలో శుక్రవారం రాత్రి భారీ వర్షాలు కురవడంతో వాగులు, వంకలు పోంగిపోర్లుతున్నాయని ప్రజలు వరద నీటి తిలకించేటప్పుడు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలో 5సెం.మీ వర్షాపాతం నమోదైందని, ఖరీఫ్ సీజన్‌లో రైతులు సిరులు పండించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులు ఇలాగే ఉన్నట్లయితే నిజాంసాగర్‌లోకి వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుందన్నారు. ఆర్డీవో రాజేశ్వర్, డిప్యూటి ఈఈ దత్తాత్రి, తహసీల్దార్‌నాగరాజుగౌడ్, ఏఈలు శివప్రసాద్, బాసిద్ తదితరులున్నారు.

# గోవధశాలలకు పశువుల అక్రమ రవాణా

● మధ్యప్రదేశ్ టూ హైదరాబాద్ వయా మద్నూర్ ● పోలీస్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు ● 55 లేగదూడలు, లారీ స్వాధీనం

**మద్నూర్ :** కేంద్రప్రభుత్వం దేశంలో ఎక్కడినుంచైనా పశుసంపద అక్రమంగా తరలిపోకుండా ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. అనుమతులు లేకుండా దేశంలో విచ్చలవిడిగా పశువులు అక్రమ రవాణాతో గోవధశాలలకు సరఫరా చేయడం జరుగుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకోని కేంద్రప్రభుత్వం ప్రతి మండలాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలను ముమ్మరం చేపట్టింది. మద్యప్రదేశ్ నుంచి తెలంగాణరాష్ట్రంలోని రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు అక్రమంగా అనుమతులు లేకుండా 55 లేగదూడలను లారీలో రవాణా చేస్తుండగా మద్నూర్ పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టు వద్ద పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టడం జరిగింది. పోలీసులు తనిఖీలు చేస్తున్న సమయంలో లారీ డ్రైవర్ చెక్‌పోస్టు వద్ద ఆపకుండా లారీ స్పీడును వేగవంతం చేశాడు. ఇది గమనించిన మద్నూర్ పోలీసులు లారీని వెంబడించి మద్నూర్ మండలం లచ్చన్‌గేటు వద్ద పట్టుకోవడం జరిగింది. లారీని నిలిపివేసి పరిశీలించగా అందులో 55 లేగదూడలు ఉన్నట్లు గుర్తించి పోలీస్ స్టేషన్‌కు లారీని తరలించారు. లారీ డ్రైవర్, యజమాని అయిన సంతోష్ ను పోలీసులు విచారించగా బక్రీద్ సందర్భంగా హైదరాబాదు లోని గోవధశాలకు పశువులను తరలిస్తున్నట్లు తెలిపాడు. ఈయన మద్యప్రదేశ్ లోని ఖాజాపూర్‌కు చెందిన వాడు కాగా బిబిసా అనే గ్రామ పశువుల మార్కెట్ నుంచి లేగదూడలను కోనుగోలు చేసి ఒకే లారీలో 55 పశువులను కాళ్లు కట్టేసి పై నుంచి ఎవ్వరు గుర్తుంచకుండా తాడిపత్రి కప్పేసి శుక్రవారం తెల్లవారు జామున మద్యప్రదేశ్ నుండి బయలుదేరినట్లు డ్రైవర్ తెలిపాడు. దీంతో పోలీసులు 55లేగదూడలతో ఉన్న లారీని మద్నూర్ మార్కెట్ యార్డులోకి తరలించి పశువులను లారీ నుంచి వదిలేశారు. రెండు రోజులుగా ప్రయాణంలో పశువులకు మేత, నీరు లేకపోవడంతో మూడు పశువులు మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మరికొన్ని అనారోగ్యానికి గురి కావడంతో మద్నూర్ పశువైద్యాధికారి అబ్దుల్‌మాజిద్ తో వైద్యం చేయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు.



లారీలో పశువులను తరలిస్తున్న దృశ్యం



లారీల నుంచి బయటకు తీస్తున్న పశువులు

# బతుకమ్మ చీరలు అందరికీ అందాలి

వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్

**కామారెడ్డి :** బతుకమ్మ పండగ సందర్భంగా గ్రామాల్లో, మండలాల్లో, మున్సిపాల్టిలో చీరల పంపిణీ అందరికి అందేలా చర్యలు తీసుకోవాలని శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్లను రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీకి అర్హులైన 18 సంవత్సరాలు నిండిన మహిళలు, ఆహార భద్రత కార్డు కలిగిన వారు, ఆధార్ కార్డు కాని, ఇతర గుర్తింపు కార్డులు చూపించిన వారికి సెప్టెంబర్ 18,19,20 తేదిల్లో చీరలను పంపిణీ చేయాలని అదేశించారు. గ్రామ, మండల, మున్సిపల్ వార్డుల్లో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెస్కో ద్వారా పంపిణీ చేయబడుతున్న చీరలను భద్రపర్చుటకు గోడౌన్లను గ్రామ స్థాయి నుంచి గుర్తించి అర్హులైన మహిళల జాబితాను సిద్దంగా ఉంచాలన్నారు. మహిళల చీరల పంపిణీకి గ్రామస్థుల్లో నిర్ణీత ప్రదేశం, సమయం పై ప్రచారం నిర్వహించి టామ్‌టామ్ చేయించాలన్నారు. చీరల పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా శాంత్రి భద్రత చర్యలు చేపట్టాలన్నారు. రేషన్ షాపులకు సమాచారాన్ని అందించాలన్నారు. జిల్లాకు అందించిన చీరల వివరాల పై ధృవీకరణ పత్రం అందించాలన్నారు. చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు పాల్గొన్నడంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో టెక్స్ టైల్ కమిషనర్ శైలజ, సివిల్ సప్లయి కమిషనర్ శాంతకుమారి ఆర్డీవో కార్యాలయం సమావేశంలో కలెక్టర్ సత్యనారాయణ, జేసీ సత్తయ్య, డీఆర్వో మణిమాల, డీఆర్‌డీఏపీడీ చంద్రమోహన్‌రెడ్డి, సీపీవో శ్రీనివాస్, ఆర్డీవో శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కల్టెర్, అధికారులు